

వీక్లీ రౌండప్

సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 27 మార్చి 2024

పేజీలు 12



# నిరుద్యోగులకు న్యాయం చేయండి...ప్లీజ్..!

General English ★ ARITHMETIC ★ Economics



భారతదేశ చరిత్ర




ఇండియన్ పాలిటీ



తెలంగాణా జాగ్రఫీ

## పోటీ పరీక్షల ప్రత్యేకం

# నిరుద్యోగులకి న్యాయం చేయండి...ప్లీజ్..!

**మనదేశంలో మనిషి జీవితం 65 సంవత్సరాలు అనుకుందాం. లేదూ 70 అనుకుందాం. ఈ 70 సంవత్సరాలలో కెరీర్‌లో స్థిరపడటానికి కఠోరశ్రమకు ఐదేళ్ళు లేదా సరే పదేళ్ళు అనుకుందాం. కానీ 20 సంవత్సరాల పాటు కెరీర్‌లో స్థిరపడటానికే కేటాయిస్తే 20 సంవత్సరాల వయసు నుండి 40 సంవత్సరాల వయసు వచ్చే వరకు పోటీ పరీక్షలు రాస్తూనే ఉంటే, ఈ బాధను ఏమనాలి? ఈ పరిస్థితికి ఎవరిని నిందించాలి? పెరుగుతున్న పోటీని, తగ్గుతున్న ఉద్యోగాల ఖాళీల సంఖ్యను అనాలా? లేదా సంవత్సరాల తరబడి యువతను పట్టించుకోని ప్రభుత్వాలను అనాలా? లేదా 100 మంది మనుషుల స్థానంలో ఒక్క కంప్యూటర్ లేదా ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ పని చేసేస్తుంటే ఏడవాలో, నవ్వోలో అర్థం కాని వెర్రి పరిస్థితి.**

డిగ్రీలు చేసేది విజ్ఞానం కొరకు కాదు, బతకడం కొరకు అనేది అందరికీ తెలిసిందే. డిగ్రీలు చేసి పొట్ట చేతపట్టుకొని సర్టిఫికేట్లు సంచిలో వేసుకొని బియ్యం మూటలు భుజాన వేసుకొని అప్పుడే కదిలిపోతున్న రైలు పెట్టెను అందుకొని హైదరాబాద్, బెంగుళూరుకు తరలి పోతున్న యువతను చూసినపుడు గుండె తరుక్కుపోక మానదు. నిరుద్యోగ యువత అందరికీ పాలకులు ఉద్యోగాలు ఇవ్వలేరు... నిజమే! కనుకనే ప్రభుత్వ ఉద్యోగాలకి మించి ప్రైవేటు పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పించగలిగితే, అది సాఫ్ట్‌వేర్ జాబ్ అయినా, ఇంకా ఏదయినా హెచ్ ఆర్ జాబ్ అయినా కొంతమేరకు నిరుద్యోగ నిరీక్షణను తగ్గించిన వారవుతారు. అలానే సకాలంలోఇచ్చే నాలుగు ఉద్యోగాలకయినా నోటిఫికేషన్‌లు జారీ చేయాలి.

**రిక్రూట్‌మెంట్ షెడ్యూల్ పై భరోసా కావాలి....**


మనదేశంలో అత్యంత ప్రమాదకరమయిన అంశం ఏమంటే, వ్యవస్థలపై యువత, నమ్మకాలు క్రమేపీ సన్నగిల్లి పోతున్నాయి. ఇది అస్సలు మంచిది కాదు. వ్యవస్థలు సరిగ్గా లేనపుడు దేశం బలంగా ఉండదు. **ఇదిగో, ఈ సంవత్సరానికి ఇన్ని ఉద్యోగాలు ఇస్తాం. ఇంకా క్రమంగా పెరిగే ఉద్యోగాలను కూడా కలుపుతాం. ఫలానే నెలలో నోటిఫికేషన్ ఇస్తాం. ఫలానా సమయానికి రిక్రూట్‌మెంట్ పూర్తి చేస్తాం'** అన్న భరోసా ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ, ఆ మాటకొస్తే దేశంలోనూ అస్సలు లభించడం లేదు. అంతా గాలివాటం అయిపోయింది. సముద్రంలో ఎటుగాలి వీస్తే అటు నౌక కదిలి పోయినట్టు ప్రభుత్వాల నిరుద్యోగ భరోసా కూడా అలానే సాగిపోతుంది. అందుకనే యువత అప్పుడప్పుడు హుద్ హుద్ తుఫాను లాగా తమ నిరసనలతో హోరెత్తిస్తూ ఏదో ఒక తీరాన్ని తాకి అలజడి సృష్టిస్తున్నారు.

**యువత కెరీర్ పై దృష్టి సారించాలి ..**

18–30 సంవత్సరాల మధ్య యువత ప్రాథమికంగా ఎమోషన్‌గా ఉంటారు. ఆ ఎమోషన్‌ను వేరే ఆలోచనల వైపు మరల్చకుండా వారివారి కెరీర్‌పై పెట్టించగలిగితే లభించే అద్భుతాలకు ఆకాశం చాలదు. వివేకానందుల వారు ఇలా అన్నారు. ఉక్కునరాలు, ఇనుపకండరాలు, వజ్ర సంకల్పం యువత ధ్యేయం కావాలి. నిజమే.. కానీ పాలిస్తున్న ప్రభుత్వాలు రకరకాలుగా యువతను నిర్వీర్యం చేస్తుంటే వజ్రాలు ఎక్కడ తయారవుతాయి?...ఇనుప ముక్కలు తప్ప.

ఒకవైపు కాటేసే యవ్వనం, మరోవైపు ఉక్కిరిబిక్కిరి చేస్తున్న సోషల్ మీడియా, ఇంకోపక్క మధ్యతరగతి ఫాల్స్ ప్రెస్టేజీ జీవితాలు, సమాజం చేసే నిందలు...ఇన్నింటిని తట్టుకొని ఒక జాబ్ సాధించ డమంటే ఆషామాషీ కాదు, పంటిబిగువున బాధను వత్తిపెట్టి లక్ష్యం దిశగా సాగిపోవాలి. సరే!, ఇవన్నీ అందరూ భరించవలసిందే. కానీ ప్రభుత్వాలు సకాలంలో స్పందించి ఉద్యోగాలు ఇస్తే ఆ సమయానికి, తమకున్న వయస్సుకి, కష్టపడి చదివి ఉద్యోగాలు సాధిస్తారు.

**మనదేశంలో అత్యంత ప్రమాదకరమయిన అంశం ఏమంటే, వ్యవస్థలపై యువత నమ్మకం క్రమేపీ సన్నగిల్లి పోతున్నది. సంవత్సరాల తరబడి నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు ఎదురుచూడటం, చివరకు ఎలక్షన్‌ల సమయంలో హడావుడిగా ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడం, ఉద్యోగార్థులను ఉక్కిరిబిక్కిరి చేయడం , నిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేసే ప్రశ్నాపత్రాలు, కోర్టు కేసులు, వాయిదాలు.. దీనికి కారణం. ఫ్రెషర్స్ ఐతే రీసెంట్ గ్రూప్-1,2 ప్రిలిమ్స్ పేపర్ల దెబ్బకి ఇటువైపు తిరిగి చూడడానికే భయపడుతున్నారు. జాబ్ కేలండర్ ప్రకటించడం వంటి కొన్ని సంస్కరణలతో నిరుద్యోగులకు న్యాయం చేయాలి.**



**పరీక్ష అంటేనే భయం కల్పించే ప్రశ్నాపత్రములు ...**

సరే, నాలుగేళ్ళకో, ఐదేళ్ళకో నోటిఫికేషన్ వస్తుందనుకుందాం! తీరా పరీక్ష పేపర్లు చూసి కళ్ళు బైర్లు కమ్మి కాసేపటి వరకూ కనపడవు. మతి తప్పినంత పని అవుతుంది. చదువుతుంది వేరు, అడుగుతుంది వేరు. వినేవాడికి చెప్పేవాడు లోకువ అన్నట్లు ప్రశ్నాపత్రంలోని ప్రతిప్రశ్న కఠినాతి కఠినంగా ఉండడం గమనించవచ్చును. "ఎలా ఆన్సర్ పెడతావో చూస్తా! నీ పని చెప్తా!" అన్నట్టు ప్రశ్నాపత్రం ఉంటోంది. ట్రాన్స్‌లేషన్ తిప్పలు మనలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. పరీక్ష అంటేనే భయం కల్పించే విధంగా ఉంటున్నాయి ప్రశ్నాపత్రములు. ప్రశ్నాపత్రాలను మరీమరీ టూమచ్ కఠినంగా ఇచ్చినపుడు గ్రామీణప్రాంత అభ్యర్ధులకు తీవ్రనష్టం జరుగుతుంది. పోటీ పడలేరు. సాధారణంగా పేపర్ టఫ్‌గా వచ్చినపుడు కటాఫ్ మార్కుకూడా తగ్గుతుందనేది కూడా నిజం.

**ప్లాన్ బి రూపొందించుకుని ప్రిపేర్ అవ్వాలి**

ఇప్పుడున్న పోటీ పరీక్షల పరిస్థితిని గమనిస్తే మనం ఏదో ఒకటి ప్లాన్ బి చేసుకుంటూ ప్రిపేర్ అవ్వాల్సి ఉంది. అంతేగాని వీటికొరకు కూర్చోవద్దు. నమ్మడానికి వీలు లేదు. నా విషయమే చెపుతాను చూడండి. హైదరాబాద్‌లో ఒక చిన్న ఉద్యోగం చేసుకుంటూ (ఉద్యోగ సోపానం మ్యాగజైన్‌లో సబ్ ఎడిటర్) ఖర్చులకి డబ్బులు సంపాదించుకుంటూ ఉద్యోగార్ధులకి కోచింగ్ ఇస్తూ ఈ రెండు పనుల్లో బిజీగా ఉండి కూడా నేను జాబ్ కొట్టాను. మీరందరూ అలా కష్టపడాలని నేననడం లేదు. చిన్నదో, పెద్దదో ఏదో ఒకటి చేసుకుంటూ మన ఖర్చుల నిమిత్తం మనం పని చేసుకుంటూ చేసే దగ్గర నమ్మకంగా పని చేస్తూ, పర్మిషన్స్ తీసుకొని పోటీ పరీక్షలకి ప్రిపేర్ అవ్వాలి. జొమాటోలో, స్విగ్గీలో పని చేస్తూ పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్నవారు చాలామంది ఉన్నారు. సెక్యూరిటీ జాబ్‌లు చేస్తూ ప్రిపేర్ అయ్యేవారూ ఉన్నారు. ఏం చేద్దాం!, తప్పదుగా. మన ఎమోషన్‌కి మనమే బాధ్యుల వ్వలేము కదా! యూట్యూబ్‌లో కసితీరా కామెంట్లు పెడితే సమస్య పరిష్కారం కాదు కదా! మొన్న అందరం ఒక మాట అనుకున్నాం!. గ్రూప్-2 ప్రిలిమ్స్ కి 1:100ని రిక్వెస్ట్ చేసాం, సక్సెస్ అయ్యాం.

వయసులో ఎలా ఉంటుందంటే ఏదైనా సాధించగలం, ఏదయినా చేయగలం అని ఒకరకమయిన మొండి పట్టుదల ఉంటుంది. ఇందులో ఏదయినా సాధించగలం అనేది లక్ష్యంగా పెట్టుకోవాలి గానీ ఏదయినా చేయగలం అనేది లక్ష్యం కాకూడదు. ఏదన్నా జరిగితే నష్టపోయేది మనమే కదా! ఆలోచించండి. ఇష్టం వచ్చినట్లు ఎదుటివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తూలనాడకూడదు.

ప్రభుత్వాలు కూడా ఎన్నికలకి ముందు గెలిస్తే చాలు అన్న చందాన హామీలిచ్చేస్తాయి. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను మరచిపోతాయి. ఉద్యోగాల కేలండర్ ఇస్తామన్నది కూడా గట్టి హామీనే కదా! కానీ అమలుకు నోచుకోలేదు. పదో, వందో, వెయ్యో, ఎన్నో కొన్ని జాబ్స్‌తో నోటిఫికేషన్‌లు ఇస్తుంటే ఉద్యోగార్ధులకి ఉద్యోగాలొస్తాయి. అలాకాక ఎలక్షన్‌ల సమయంలో హడావుడిగా ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడం, ఉద్యోగార్ధులను ఉక్కిరిబిక్కిరి చేయడం తప్ప లాభం అటు ప్రభుత్వానికి రాదు, ఇటు నిరుద్యోగులకి రాదు. హడావుడి తప్ప. దీనికి తోడు కఠిన ప్రశ్నాపత్రాలు. పరీక్ష రాసిన పురుష అభ్యర్ధులయితే పరీక్ష రాసిన బాధను మరిచిపోవడానికి ఫ్రెండ్స్‌తో సినిమాకో, షికారుకో వెళ్ళి కొంతలో కొంతన్నా రిలాక్స్ అవుతారు. కానీ అమ్మాయిలకు అబ్బాయిలకున్నంత స్వేచ్ఛ ఉండదు. మరి మహిళలు తమ బాధ ఎవరికి చెప్పుకోవాలి? జాబ్ కొడితే మంచి జీవితం, మరోఉద్యోగం ఉన్న అతనితో పెండ్లి, ఫలితంగా ఒక సామాజిక భద్రత లభిస్తాయన్నది నిజం. కానీ నాలుగైదేళ్ళు చదివి, నెగిటివ్ దెబ్బకు సాధించిన మార్కులను కూడా పోగొట్టుకొని ఎవరికీ చెప్పుకోలేక కుమిలి కుమిలి ఏడుస్తున్న అమ్మాయిలెందరో ఉన్నారు. ఆశ చంపుకోలేక మరికొంత మంది అమ్మాయిలు, అబ్బాయిలు 'సార్! మళ్ళీ గ్రూప్-2 నోటిఫికేషన్ ఎపుడొస్తుంది?' అని అడుగుతుంటే ఏం చెప్పాలో తెలియక కళ్ళ వెంట నీళ్ళు వస్తున్నాయి.

**జాబ్ కేలండర్ ప్రకటించాలి...**

చివరగా ఒక మాట! ప్రశ్నాపత్రాలు కఠినంగా ఇచ్చినా, సులువుగా ఇచ్చినా నింపేది ఆ ప్రకటించిన ఉద్యోగాలే కానీ ఎక్కువ ఉద్యోగాలకి కాదు. పేపర్లు కఠినంగా ఇచ్చి కాసుకోండి అన్నా నింపేది ఆ ప్రకటించిన ఉద్యోగాలకే కదా! ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య పెరగదు కదా! కనుక ఎ.పి.పి.ఎస్సీ కూడా నిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేసే ప్రశ్నాపత్రాలు కాకుండా మధ్యస్తంగా ఇవ్వాలి. ఫ్రెష్‌గా పోటీపరీక్షలు రాద్దాం అని వచ్చిన ఫ్రెషర్స్‌కి రీసెంట్ గ్రూప్-1,2 ప్రిలిమ్స్ పేపర్లు దెబ్బకి ఇటువైపు తిరిగి చూడడానికే భయపడుతున్నారు. ప్రభుత్వం కేలండర్‌ని యుపీఎస్సీ లాగా ప్రకటించాలి. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం కేలండర్‌ని ప్రతి ఏటా ప్రకటిస్తుంది. తెలంగాణా ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు చేపట్టింది. ఆంధ్రా ప్రభుత్వం కూడా, అంటే రేపు కొలువుదీరే కొత్త ప్రభుత్వం కూడా మొట్ట మొదటగా చేయవలసింది జాబ్ కేలండర్ ప్రకటించడం. ఇంతకన్నా జేజేలు కొట్టించుకునే పని ఇంకోటి ఉండదు.

**రైతు వర్షం కొరకు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తాడు. ఒక అమ్మ తన బిడ్డ కోసం ప్రాణాలు చిక్కబట్టుకొని ఎదురుచూస్తుంది. అలానే ఒక నిరుద్యోగి బిక్కుబిక్కుమంటూ అనుక్షణం భయపడుతూ, ఉద్యోగాల ప్రకటన కొరకు ప్రభుత్వం వైపు ఎదురు చూస్తుంటాడు. ప్లీజ్! ప్రభుత్వాలూ... ఇది మరవకండి. నిరుద్యోగులకి న్యాయం చేయండి!!**

## ఇలాంటి ప్రశ్నలకు ఒక్క నిమిషం సరిపోతుందా....?

ఇటీవల కాలంలో గ్రూప్ పరీక్షలలో ప్రశ్నలు అడిగే తీరు పూర్తిగా మారింది. ప్రశ్నలు, జవాబులు పేరాలకు పేరాలు ఇస్తున్నారు. కానీ ఒక్కో ప్రశ్నకు ఒక్కో నిమిషం సమయం మాత్రమే ఇచ్చారు. ఆ ఒక్క నిమిషంలోనే ప్రశ్నను చదివి అర్థం చేసుకోవాలి. నాలుగు ఆప్షన్స్ అయిన ఆన్సర్స్‌లను చదవాలి. ఆ తరువాత జవాబు గుర్తించాలి. ఇన్ని ప్రాసెస్‌లు ఒక్క నిమిషంలో సాధ్యమా? అసలే సమయం సరిపోవటం లేదంటే ఇప్పుడు ఒక్కో ప్రశ్న క్రింద నాలుగు ఆప్షన్స్‌కి బదులు ఐదు ఆప్షన్‌లు ఇస్తున్నారు. మళ్ళీ వాటికింద సత్యాలు కానివి, సరైనది గుర్తించండి అంటూ అడుగుతున్నారు.

ఎక్కడయినా ప్రశ్నాపత్రం అంటే కొన్ని సులువుగా, కొన్ని మధ్యస్థంగా, కొన్ని కఠినంగా ఉండాలి. కానీ ఇప్పుడడిగే ప్రతి ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలన్నీ కఠినాతి కఠినంగా ఉంటున్నాయి. ప్రశ్న అడిగే ఎగ్జామినర్ ఒక ప్రశ్న – ఒక జవాబుతో సంతృప్తి పడడం లేదు. ఒక ప్రశ్నలోనే ఐదు ప్రశ్నలు, ఐదు జవాబులు ఉండేటట్లు ప్రశ్నలను సన్నద్ధం చేస్తున్నారు. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు ముఖ్యంగా ఫ్రెషర్స్ పరీక్షలంటేనే భయపడుతున్నారు.

అనువాద దోషాలు కూడా అభ్యర్థులను ఇబ్బంది పెడుతున్నాయి. గ్రూప్ పరీక్షలు రాసే వారిలో ఎక్కువ మంది తెలుగు మీడియం అభ్యర్థులే, కానీ ఏపీపీఎస్సీ మాత్రం ఇంగ్లీష్ వెర్షన్‌ను ప్రామాణికంగా పరిగణిస్తోంది. దీనివల్ల తెలుగు మీడియం, గ్రామీణ అభ్యర్థులు నష్టపోతున్నారు. మొన్నటి గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లోని పాలిటీ విభాగపు ఒక్కో ప్రశ్న ఏకంగా ఒక్కో పేజీని ఆక్రమించింది. జవాబులు పేరా పేరాలు ఉన్నాయి. ఒక్క నిమిషంలో ఇదంతా చదివి జవాబులు గుర్తించాలంటే, సదరు ప్రశ్న తయారు చేసిన వారు కూడా చేయలేరు. ఇదో రకమయిన మానసిక హింస. పేరా పేరా ప్రశ్నలు జవాబులు చూసిన ఉద్యోగార్థుల్లో మానసికత చలించి ఏదో ఒకటి బబుల్ చేసి వచ్చేసారు. నిజాయితీగా ఇలాంటి ప్రశ్నలకు జవాబు గుర్తించాలంటే కనీసంలో కనీసం ఐదు నిమిషాలు పడుతుంది. ఒక్క నిమిషంలో జవాబు గుర్తించాలంటే అసాధ్యమయిన పని. దీనికి తోడు నెగిటివ్ మార్కుల భయం మరోవైపు ఉండనే ఉంది. కనుక నియామక సంస్థలు ఈ విషయాన్ని గుర్తించాలి. సంస్కరణలు తేవాలి. ఇలాంటి విధానాలు బయట నుండి చూసేవారికి అంతగా అర్థం కాకపోవచ్చు. కానీ పరీక్షలో ఇలాంటి ప్రశ్నలను ఎదుర్కొనే వారికి మానసిక స్థిరత్వం దెబ్బ తింటుంది. గమనించండి.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# భారతదేశ చరిత్ర

## APPSC,TSPSC GROUP-1,2, JL, DL, SET, Other Competitive Exams

1. ఆర్యుల దాడి వల్ల మొట్టమొదటిగా పతనం అయిన సింధు ప్రాంతం ఏది ?
   1.మొహంజొదారో 2. హరప్పా
   3. కాళీబంగన్ 4. లోథాల్
2. ఆర్యుల కాలంలో 'దంపతి' అనగా....
   1.తండ్రి 2. తల్లి
   3. కుమార్తె 4. రాయబారి
3. బౌద్ధాన్ని ఆచరించని రాజ్యం ఈ క్రింది వానిలో ఏది?
   1.మగధ 2. కోసల
   3. అవంతి 4. వత్స
4. ఈ కింది వానిలో సరికాని జత ఏది?
   1.బింబిసారుడు -జైనం
   2.బిందుసారుడు-అజీవకం
   3.మక్కలి గోశాల – అజీవకం
   4. అజిత కేశ – జైనం
5. చాణక్యుడు- చంద్రగుప్తమౌర్యుడు అలెగ్జాండర్‌ను కలుసుకున్నట్లు తెలిపే ఆధారం ఏది?
   1. టాలమి 2. స్ట్రాంబోస్
   3. ప్లూటార్క్ 4. ప్లిని
6. ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి?
   1. సింహవిష్ణువు – అవనిసింహ
   2. మహేంద్ర వర్మ – విచిత్ర చిత్త
   3. మొదటి నరసింహ వర్మ -మహామల్ల
   4. రెండో నరసింహ వర్మ – రాచమల్ల
7. 'మధురై కొండ' బిరుదు పొందిన చోళరాజు ఎవరు?
   1. రాజరాజ చోళ 2. పరాంతకచోళ
   3. రాజేంద్ర చోళ 4. అధి రాజేంద్ర
8. ఈ కింది వారిలో 'అభినవ దండి' ఎవరు?
   1. భారవి 2. కేతన
   3. వల్లభాచారి 4. రంగన
9. ఏ యుద్ధంలో బాబర్ తను గెలవడం కోసం జీహాద్ ప్రకటించాడు ?
   1. మొదటి పానిపట్టు యద్ధం
   2. కాణ్వా యుద్ధం
   3. చౌసా యుద్ధం
   4. కనోజ్ యుద్ధం
10. అరబ్బుల దండయాత్ర 712 ఎ.డి. కాలం నాటి బాదామి చాళుక్య రాజు ఎవరు?
   1. రెండో విక్రమాదిత్యుడు
   2. కీర్తివర్మ
   3. రెండో పులకేశి 4. కర్కరాజు
11. ఇండో-పర్సానిస్ వాస్తుకళ ఎవరి కాలంలో అభివృద్ధి చెందింది?
   1.బాబర్ 2. అక్బర్
   3. షేర్షా 4. షాజహాన్
12. "రాజపుత్రుల స్వాతంత్ర్యాన్ని అపహరించిన మొదటి మొగలు రాజు అక్బర్" అన్న చరిత్రకారుడు ఎవరు?
   1.మజుందార్ 2. వి.ఎ.స్మిత్
   3. మోర్‌లాండ్ 4. కల్నల్ టాడ్
13. మొగలాయిలు జహంగీర్ కాలంలో కాందహార్‌ను కోల్పోయిన సంవత్సరం ఏది?
   1.1621-22 2.1721-22
   3. 1630-31 4.1619-20
14. హుమాయున్ బిరుదు ఏది?
   1.జహీరుద్దీన్ 2. నాశిరుద్దీన్
   3. మొయినుద్దీన్ 4. నూరుద్దీన్
15. అద్దాల మేడ (షీష్ మహల్)ను నిర్మించిన మొగల్ రాజు ఎవరు?
   1.అక్బర్ 2. షాజహాన్
   3. ఔరంగజేబు 4. జహంగీర్
16. ఔరంగజేబు చేతిలో గురుతేజ్ బహదూర్ చనిపోయిన సంవత్సరం ఏది?
   1.1675 2. 1679
   3.1681 4. 1691
17. పోర్చుగీసులు గోవాను పొందిన సంవత్సరం
   1.1501 2. 1520
   3.1531 4. 1510
18. ఈ కింది ఓడరేవుల్లో ఆంగ్లేయులు కట్నం కింద పొందినది ఏది?
   1. మద్రాస్ 2. బాంబే
   3. కలకత్తా 4. కడలూరు
19. ఆంగ్లేయులు సెయింట్ డేవిడ్ కోటను ఎక్కడ నిర్మించారు ?
   1. కడలూరు 2. మద్రాస్
   3. బాంబే 4. కలకత్తా
20. భారత దేశంలో ఫ్రెంచి వారి తరపున మొదటి గవర్నర్ ఎవరు?
   1. డూప్లే 2. డుమాస్
   3. మార్టిన్ 4. లెనాయిడ్
21. ఈ క్రింది వానిలో అసలు కర్నాటక యుద్ధాలతో సంబధం లేని యుద్ధం ఏది?
   1. వందవాసి యుద్ధం
   2. శాంథోమ్ యుద్ధం
   3. అంబూరు యుద్ధం
   4.ఎక్స్-లా-చాపెల్ యుద్ధం
22. ఈ క్రింది వారిలో 1950 వరకు జీవించి యున్న జాతీయోద్యమ నాయకుడు ఎవరు?



   1. లాలా లజపతిరాయ్ 2. తిలక్
   3. బిపిన్ చంద్రపాల్ 4. అరవింద్ ఘోష్
23. మోయో కాలేజి ఎక్కడ ఉంది?
   1. ఢిల్లీ 2. ఛండీగర్
   3. రాజస్థాన్ 4. డిబ్రూగర్
24. 1881లో మొదటి ఫ్యాక్టరీ చట్టం ఏ వైస్రాయి కాలంలో వచ్చింది?
   1. కానింగ్ 2. రిప్పన్
   3. కర్జన్ 4.మేయో
25. ఇల్బర్ట్ బిల్లుకు వ్యతిరేకంగా వైట్ మ్యూటిని జరిగిన సంవత్సరం
   1.1883 2.1882
   3.1884 4.1886
26. 'ఇండియన్ మిర్రర్' పత్రికను నడిపినది?
   1.వివేకానంద
   2. కేశవ చంద్రసేన్
   3.రాజా రామ్మోహన రాయ్
   4. దయానంద్
27. తహజీబ్ అల్ అఖ్‌లర్ పత్రిక ఎవరిది?
   1. మౌలానా అబుల్‌కలాం ఆజాద్
   2. మహ్మద్ అన్సారీ
   3. సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
   4. జిన్నా
28. 1919లో వచ్చిన హరబిలాస్ శారదాచట్టం దేనికి ఉద్దేశించినది
   1.వితంతు పునర్వివాహాలకు
   2.బాల్య వివాహాల నిషేధానికి
   3. సతీసహగమనానికి
   4. బహుభార్యత్వ నిషేధానికి
29. ఆర్‌సి దత్ ఎకనామి హిస్టరి ఆఫ్ ఇండియాను రాసిన సంవత్సరం ఏది?
   1.1901 2.1919
   3.1930 4.1916
30. మొదటి వితంతు వివాహం భారతదేశంలో జరిగిన సంవత్సరం ఏది?
   1.1851 2.1856
   3.1857 4.1861
31. ఆంగ్లేయులు స్థాపించిన విశ్వవిద్యాలయాల్లో కలకత్తా విశ్వవిద్యాలయం ఒకటి. దీని నుంచి మొదటిగా పట్టభద్రులై బయటకు వచ్చిన వ్యక్తి ఎవరు?
   1. రవీంద్రనాథ్ ఠాగూర్
   2. కేశవ చంద్రసేన్
   3. బంకిం చంద్ర చటర్జీ
   4. బిపిన్ చంద్రపాల్
32. 1890లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి మొదటిగా బయటకి వచ్చిన మహిళా పట్టభద్రురాలెవరు?
   1. సరళా మోహన్ 2. రూబెన్
   3. కాదంబిని గంగూలీ
   4. అనసూయ బెహన్
33. బాల గంగాధర తిలక్ మొదటిసారిగా గణపతి ఉత్సవాలు నిర్వహించిన సంవత్సరం ?
   1.1893 2.1891
   3.1892 4. 1880
34. కాంగ్రెస్‌ను కంటిలో నలుసు అని వర్ణించినది
   1. రిప్పన్ 2. డఫ్రిన్
   3. కర్జన్ 4. లిట్టన్
35. వందేమాతర ఉద్యమ కాలంలో కలకత్తాలో జాతీయ కళాశాల ఏర్పడింది. దీనికి ప్రిన్సిపల్ ఎవరు?
   1. సుబాష్ చంద్రబోస్ 2. అరవింద్ ఘోష్
   3. బిపిన్ చంద్రపాల్ 4. ఎస్ఎన్ బెనర్జీ
36. అఖిల భారత ఖిలాఫత్ మహాసభ 1919లో ఎక్కడ జరిగింది?
   1.కలకత్తా 2. ఢిల్లీ
   3. అజ్మీర్ 4. బాంబే
37. ప్రఫుల్ల చంద్రరాయ్ అనే శాస్త్రవేత్త క్రియాశీలంగా పాల్గొన్న ఉద్యమం ఏది?
   1.సహాయ నిరాకరణ ఉద్యమం
   2. వందేమాతర ఉద్యమం
   3. క్విట్ ఇండియా
   4.ఉప్పు సత్యాగ్రహం
38. సహాయ నిరాకరణ ఉద్యమ కాలంలో బెంగాల్‌లో జాతీయ కళాశాల ఏర్పడింది. కాగా దీని తొలి ప్రిన్సిపల్ ఎవరు?
   1.అరవింద్ ఘోష్
   2. సుభాస్ చంద్రబోస్
   3. బిపిన్ చంద్రపాల్
   4. బెనర్జీ
39. పాట్నా మున్సిపాలిటీ మొదటి అధ్యక్షుడు ఎవరు?
   1. వల్లభాయి పటేల్
   2. నెహ్రూ
   3. బాబూ రాజేంద్రప్రసాద్
   4. విఠల్ భాయి పటేల్
40. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 1920లో ఏర్పడగా దీని మొదటి అధ్యక్షుడు లాలా లజపతి రాయ్ కాగా మొదటి ప్రధాన కార్యదర్శి ఎవరు?
   1. షేట్ చమన్‌లాల్
   2. దివాన్ చమన్‌లాల్
   3. వి.ఆర్. ఖర్గే
   4. ఎస్.ఎ.డాంగ్
41. ముస్లిం లీగ్ మొదటిసారిగా పాకిస్తాన్ తీర్మానం చేసిన సమావేశం ఏది?
   1.1940 – లాహోర్ సమావేశం
   2. 1940- కరాచి సమావేశం
   3.1940 – కేంబ్రిడ్జి సమావేశం
   4. 1941 – లాహోర్ సమావేశం
42. 1906 డిసెంబర్ 30న ఏర్పడిన ముస్లిం లీగ్‌కు ఆశీస్సులు ఇచ్చిన వైశ్రాయి ఎవరు?
   1. కర్జన్ 2. మింటో
   3. హార్డింజ్ 4. ఎవరూ కాదు
43. బెంగాల్‌లో భయంకర క్షామం సంభవించిన సంవత్సరం
   1.1760 2.1770
   3.1870 4. 1820
44. స్వదేశీ ఆస్తిహక్కు చట్టాన్ని 1850లో తెచ్చినది
   1. కానింగ్ 2. మింటో
   3. డల్‌హౌసీ 4. కారన్ వాలీస్
45. గాంధీజీ గుజరాతీలోకి అనువదించిన 'సర్వోదయ'కు ఆధారమైన ఆంగ్ల పుస్తకం ఏది?
   1.టాల్‌స్టాయ్ రాసిన 'వార్ అండ్ పీస్'
   2.టాల్‌స్టాయ్ రాసిన 'అన్నా కెరీనా'
   3. రస్కిన్ రాసిన 'అన్ టు ద లాస్ట్'
   4. కిచ్‌నార్ రాసిన 'హెవెన్'
46. ఫార్వార్డ్ పత్రిక నడిపినది
   1.సుభాష్ చంద్రబోస్ 2. చిత్తరంజన్ దాస్
   3. ఎం.ఎన్.రాయ్ 4. ఎన్.జి.రంగ
47. కలకత్తాలో సుప్రీంకోర్టు ఎప్పుడు ఏర్పడింది.
   1.1784 2.1774
   3.1770 4. 1761
48. 1857 సిపాయిల తిరుగుబాటును కాన్పూర్‌లో అణిచినదిఎవరు?
   1.కాంప్‌బెల్ 2.ధన్‌బాద్
   3. లారెన్స్ 4.సిలీ
49. 1939లో 'ఫార్వార్డ్ బ్లాక్' అనే పార్టీను పెట్టినది
   1.సుభాష్ చంద్రబోస్ 2. సి.ఆర్.దాస్
   3.దాదాబాయి నౌరోజీ 4. ఎం.ఎన్.రాయ్
50. రాజాజీ ఫార్ములాలు దేనినుద్దేశించినవి?
   1. దేశ విభజన సూత్రాలు
   2. రాజ్యాంగ రచన
   3. బాధ్యతాయుత పాలన
   4. స్వయం ప్రతిపత్తి

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.2 | 2.1 | 3.4 | 4.4 | 5.3 | 6.4 |
| 7.2 | 8.2 | 9.2 | 10.1 | 11.3 | 12.4 |
| 13.1 | 14.2 | 15.2 | 16.1 | 17.2 | 18.2 |
| 19.2 | 20.3 | 21.4 | 22.4 | 23.3 | 24.2 |
| 25.1 | 26.2 | 27.3 | 28.2 | 29.1 | 30.2 |
| 31.3 | 32.3 | 33.1 | 34.2 | 35.2 | 36.2 |
| 37.2 | 38.2 | 39.3 | 40.2 | 41.1 | 42.2 |
| 43.2 | 44.3 | 45.3 | 46.2 | 47.2 | 48.1 |
| 49.1 | 50.1 | | | | |

KGH ACADEMY HYDERABAD

# SSC, RRB, Bank, Police, APPSC, TSPSC and Other Competitive Exams


# ARITHMETIC

- ఏదేని లెక్కను సూక్ష్మీకరించునప్పుడు మనము 'BODMAS'నియమాన్ని పాటించవలెను.
- ఇందులో
  B-----> బార్, బ్రాకెట్స్, —, ( ) , { }, [ ]
  O-----> 'of' అనగా గుణకారము అని అర్థము
  D-----> Division, భాగహారము, ÷
  M-----> Multiplication, గుణకారము, X
  A-----> Addition, కూడిక, +
  S-----> Substraction, తీసివేత −
- లెక్కలను సూక్ష్మీకరించునప్పుడు 'BODMAS' నియమమును పైన చూపించిన విధంగా క్రమ పద్ధతిలో , ( ) , { }. [ ], of, ÷, X, +, - గుర్తులను తొలగించాలి. లేకపోతే జవాబు తప్పు వచ్చే అవకాశము ఉంది. అందువలన అభ్యర్థులు తప్పనిసరిగా ఈ నియమాన్ని పాటించవలెను.
- అదేవిధముగా కొన్ని 'బీజగణిత సూత్రాలకు సంబంధించిన సూక్ష్మీకరణను కూడా అడుగుతారు.
- ఇటువంటి లెక్కలను 'బీజగణిత' సూత్రాలను ఉపయోగించడము ద్వారా త్వరితంగా, సులువుగా, సరియైన సమాధానములు కనుగొనవచ్చును.
- ఈ దిగువన ఇవ్వబడిన బీజగణిత సూత్రములను అభ్యర్థులు తప్పనిసరిగా నేర్చుకొనవలయును.

1. $(a+b)^2 = a^2+2ab+b^2$
2. $(a-b)^2 = a^2-2ab+b^2$
3. $(a+b)^2 + (a-b)^2 = 2(a^2+b^2)$
4. $(a+b)^2 - (a-b)^2 = 4ab$
5. $a^2-b^2=(a+b)(a-b)$
6. $(a^2-b^2)/(a+b) = (a-b)$
7. $(a^2-b^2)/(a-b) = (a+b)$
8. $(a+b)^3 = a^3+3a^2b+3ab^2+b^3$
   (OR)
   $= a^3+b^3+3ab(a+b)$
9. $(a-b)^3 = a^3-3a^2b+3ab^2-b^3$
   (OR)
   $= a^3-b^3-3ab(a-b)$
10. $a^3+b^3 = (a+b)(a^2-ab+b^2)$
11. $(a+b) = (a^3+b^3)/(a^2-ab+b^2)$
12. $a^3-b^3 = (a-b)(a^2+ab+b^2)$
13. $(a-b) = (a^3-b^3)/(a^2-ab+b^2)$
14. $(a^3+b^3+c^3-3abc)/(a^2+b^2+c^2-ab-bc-ca) = a+b+c$
15. a+b+c = 0 అయితే $a^3+b^3+c = 3abc$

## ప్రశ్నలు :

1. 2÷2x2+2-2 ను సూక్ష్మీకరించుము.
   a) 1 b) 2
   c) 3 d) 8
2. 1/4 + 1/4 ÷ 1/4 = ?
   a) 4 b) 1/4
   c) 1 d) 5/4
3. [2+(8+4÷2)] = ?
   a) 10 b) 12
   c) 6 d) 4
4. 2-[3-{6-(5-4-3)}] నుసూక్ష్మీకరించుము.
   a) 1 b) 2
   c) 3 d) 4
5. 11+11÷11x11 = ?
   a) 1 b) 22
   c) 11÷1/11 d) ఏదీ కాదు
6. [(8+8+8)÷8]/4+4+4÷4 = ?
   a) 1 b) 2
   c) 15/11 d) 1/3
7. 10-[9-{8-(7-6)}] - 5 = ?
   a) 5 b) -3
   c) 3 d) 9
8. $10^5÷(10^3x10^2)$ =?
   a) 4 b) 1
   c)100 d) ఏదీ కాదు
9. (4 ÷ 4) ÷ (4÷4) = ?
   a) 4 b) 1
   c)16 d) ఏదీ కాదు
10. 4÷{(4÷4)÷4} = ?
    a) 1 b) 1/16
    c)16 d) ఏదీ కాదు
11. (1/3÷1/3 of 1/3 )/ (1/3 of 1/3÷1/3) = ?
    a) 1 b) 9
    c) 3 d) 1/3
12. (20÷5)÷2 (16÷8) x 2+(10÷5) x (3÷2) = ?
    a) 9 b) 12
    c)15 d) 18
13. 46x46+2x46x54+54x54 =?
    a) 1 b) 100
    c) 10000 d) 1000
14. $(100+2.5)^2 - (100-2.5)^2$ = ?
    a) 2500 b) 7500
    c) 1000 d) 10000
15. $(1.49)^2-(0.51)^2$/ (1.49-0.51) = ?
    a) 1 b) 2




## SIMPLIFICATION

    c) 4 d) 0.2
16. $15^2-14^2$ = ?
    a) 15 b) 1
    c) 29 d) ఏదీ కాదు
17. $\frac{6.4x6.4x6.4+4.6x4.6x4.6}{6.4x6.4-6.4x4.6+4.6x4.6}$
    a) 6.4 b) 4.6
    c) 1.8 d) 11
18. $\frac{1.25x1.25x1.25-0.25x0.25x0.25}{1.25x1.25+1.25x0.25+0.25x0.25}$ = ?
    a) 1.25 b) 0.25
    c) 1 d) 1.4
19. Solve
    $(5.2)^3$ +3x5.2x5.2x4.8+3x5.2x4.8x4.8+$(4.8)^3$
    a) 10 b) 100
    c) 1000 d) 10000
20. solve
    $\frac{(0.5)^3+(0.3)^3+(0.2)^3-3x0.5x0.3x0.1}{0.5x0.5+0.3x0.3+0.2x0.2-0.5x0.3-0.3x0.2-0.2x0.5}$
    a) 0.7 b) 0.2 c) 0.5 d) 1

## KEY

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) b | 2)d | 3)b | 4)a | 5) b | 6) d |
| 7) c | 8) b | 9) b | 10) c | 11) b | 12) a |
| 13) c | 14) c | 15) b | 16) c | 17)d | 18) c |
| 19) c | 20) d | | | | |

## వివరణ :

1) 2÷2x2+2-2 = 1x2+2-2
   = 2+2-2
   = 4-2
   =2

2) 1/4 + 1/4 ÷ 1/4 = 1/4 + 1
   = 5/4

3) [2+(8+4÷2)] = [2+(8+2)]
   = [2+10]
   = 12

4) 2-[3-{6-(5-4-3)}] = 2-[3-{6-(5-1)}]
   = 2-[3-{6-4}]
   = 2-[3-2]
   = 2-1
   = 1

5) 11+11÷11x11 = 11+1x11
   = 11 + 11
   = 22

6) [(8+8+8)÷8]/4+4+4÷4
   = 24÷8 / 4+4+1
   = 3/9
   = 1/3

7) 10-[9-{8-(7-6)}] - 5 = 10-[9-{8-1}]-5
   = 10-[9-7]-5
   = 10-2-5
   = 10-7
   = 3

8) $10^5÷(10^3x10^2)$ = $10^5÷10^5$
   = 1

9) (4 ÷ 4) ÷ (4÷4) = 1÷1
   = 1

10) 4÷{(4÷4)÷4} = 4÷{1÷4}
    = 4÷1/4
    = 4x4/1
    = 16

11) (1/3÷1/3 of 1/3 )/ (1/3 of 1/3÷1/3)
    = [1/3÷1/9] /(1/9÷1/3)
    = 3/(1/3)
    = 3x3
    = 9

12) (20÷5)÷2 (16÷8) x 2+(10÷5) x (3÷2) =
    = 4÷2 + 2 x 2 + 2 x 1.5
    = 2 + 2 x 2 + 2 x 1.5
    = 2 + 4 + 3
    = 9

13) a = 46, b = 54 అనుకొనుము
    46x46+2x46x54+54x54
    $= a^2+2ab+b^2$
    $= (a+b)^2$
    $= (46+54)^2$
    $= (100)^2$
    = 10000

14) a = 100, b = 2.5 అనుకొనుము
    $(100+2.5)^2 - (100-2.5)^2 = (a+b)^2-(a-b)^2$
    = 4 ab
    = 4 x 100 x 2.5
    = 1000

15) a= 1.49, b = 0.51 అనుకొనుము
    $(1.49)^2-(0.51)^2/(1.49-0.51)$
    $= a^2-b^2/a-b$
    = a+b
    = 1.49+0.51
    = 2

16) a= 15, b=14 అనుకొనుము
    $15^2-14^2 = a^2-b^2$
    = (a+b) (a-b)
    = (15+14) (15-14)
    = 29 x 1
    = 29

17) a= 6.4, b = 4.6 అనుకొనుము
    $\frac{6.4x6.4x6.4+4.6x4.6x4.6}{6.4x6.4-6.4x4.6+4.6x4.6}$
    $= a^3+b^3/a^2-ab+b^2$
    = a+b
    = 6.4 + 4.6
    = 11

18) a = 1.25, b = 0.25 అనుకొనుము
    $\frac{1.25x1.25x1.25-0.25x0.25x0.25}{1.25x1.25+1.25x0.25+0.25x0.25}$ = ?
    $= a^3-b^3/a^2+ab+b^2$
    = a-b
    = 1.25 - 0.25
    = 1

19) a=5.2, b=4.8 అనుకొనుము
    (5.2)3+3x5.2x5.2x4.8+3x5.2x4.8x4.8+(4.8)3
    $= a^3+3a^2b+3ab^2+b3$
    $= (a+b)^3$
    $= (5.2+4.8)^3$
    $= (10)^3$
    = 1000

20) a=0.5, b=0.3 c=0.2 అనుకొనుము
    $\frac{(0.5)^3+(0.3)^3+(0.2)^3-3x0.5x0.3x0.1}{0.5x0.5+0.3x0.3+0.2x0.2-0.5x0.3-0.3x0.2-0.2x0.5}$
    $= a^3+b^2+c^3-3abc/a^2+b^2+c^2-ab-bc-ca$
    = (a+b+c)
    = (0.5+0.3+0.2)
    = 1

### BODMAS Rule

BODMAS rule is an acronym that is used to remember the order of operations to be followed while solving expressions in mathematics.

BODMAS stands for B - Brackets, O - Order of powers or roots, (in some cases, 'of'), D - Division, M - Multiplication A - Addition, and S - Subtraction. It means that expressions having multiple operators need to be simplified from left to right in this order only. First, we solve brackets, then powers or roots, then division or multiplication (whichever comes first from the left side of the expression), and then finally, subtraction or addition, whichever comes on the left side.

### Easy Ways to Remember the BODMAS Rule

The simple rules to remember the BODMAS rule are given below:

- Simplify the brackets first.
- Solve all exponential terms.
- Perform division or multiplication (go from left to right)
- Perform addition or subtraction (go from left to right)

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఇండియన్ బ్యాంకులో 146 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు**

చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, మేనేజర్ తదితర స్పెషల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇండియన్ బ్యాంక్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో సీఏ, సీఏఏఏ, ఐసీడబ్ల్యూఏ, డిగ్రీ, పీజీ డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభంకాగా ఏప్రిల్ 1 వరకు అప్లయ్ చేసుకోవచ్చు. రాత పరీక్ష, ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ, దరఖాస్తుల షార్ట్‌లిస్ట్ తదితరాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

మొత్తం పోస్టులు : 146

పోస్టులు: చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, మేనేజర్

విభాగాలు: క్రెడిట్, ఎన్ఆర్ బిజినెస్ రిలేషన్‌షిప్, సెక్యూరిటీ, ఎంఎస్ఎంఈ రిలేషన్‌షిప్, డిజిటల్ మార్కెటింగ్, ఎస్ఈవో అండ్ వెబ్‌సైట్ స్పెషలిస్ట్, సోషల్ మీడియా స్పెషలిస్ట్, తదితరాలు.

అర్హతలు: సంబంధిత విభాగంలో సీఏ, సీడబ్ల్యూఏ, ఐసీడబ్ల్యూఏ, డిగ్రీ, పీజీ డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక : రాత పరీక్ష, ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ, దరఖాస్తుల షార్ట్‌లిస్ట్ తదితరాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

దరఖాస్తు ఫీజు : రూ.1000. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు రూ.175గా నిర్ణయించారు.

వెబ్‌సైట్ : https://www.indianbank.in/career/

**నవోదయ విద్యాలయాలో 1377 నాన్ టీచింగ్ పోస్టులు**

నవోదయ విద్యాలయ సమితి నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1377 పోస్టులను భర్తీ చేస్తున్నది. ఇవి హెడ్‌క్వార్టర్స్, రీజినల్ ఆఫీసులు, జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఉన్నాయి. దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఈ నెల 30లోపు దరఖాస్తు చేయాలి. అభ్యర్థులను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపికచేస్తారు.

మొత్తం పోస్టులు: 1377

ఇందులో ఫీమేల్ స్టాఫ్ నర్స్-121, స్టెనోగ్రాఫర్-23, కంప్యూటర్ ఆపరేటర్-2, జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్-4, మెస్ హెల్పర్-442, ల్యాబ్ అటెండెంట్-161, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్-5, జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్, ఆడిట్ అసిస్టెంట్-12, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్-381, క్యాటరింగ్ సూపర్‌వైజర్-78, ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్-128, లీగల్ అసిస్టెంట్-1, మల్టీ టాస్కింగ్ స్టాఫ్-19 చొప్పున పోస్టులు ఉన్నాయి.

ఎంపిక ప్రక్రియ: రాతపరీక్ష , స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో

దరఖాస్తు ఫీజు: ఫీమేల్ స్టాఫ్ నర్స్ పోస్టుకు రూ.1500, మిగిలిన పోస్టులకు రూ.1000, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.500

ఈ-మెయిల్: navodaya.gov.in

**నీట్ పీజీ 2024 పరీక్ష మళ్లీ వాయిదా**

నీట్ పీజీ 2024 పరీక్ష తేదీ మరోమారు మారింది. ఈ పరీక్షను జూన్ 23న నిర్వహించనున్నట్టు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) ప్రకటించింది. ఈ మేరకు పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్, నేషన్ మెడికల్ కమిషన్ సంయుక్తంగా మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ, హెల్త్ సైన్సెస్ డైరెక్టరేట్ జనరల్, మెడికల్ సైన్సెస్ నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్‌తో నిర్వహించిన సమావేశంలో రీషెడ్యూల్ చేసింది. కాగా ఇప్పటికే నీట్ పీజీ 2024 పరీక్ష రెండు సార్లు వాయిదా పడింది. తొలుత ఇచ్చిన ప్రకటన ప్రకారం.. మార్చి 3వ తేదీన పరీక్ష నిర్వహించవల్సి ఉంది. అయితే ఈ పరీక్షను జులై 7న నిర్వహించనున్నట్లు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ గత జనవరిలో ప్రకటించింది. ఇప్పుడు అంతకంటే ముందే జూన్ నెలలోనే పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు నీట్ పీజీ అభ్యర్థులు గమనించాలని తన ప్రకటనలో కోరింది. పరీక్షకు అర్హత కటాఫ్ తేదీ ఆగస్టు 15గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ తేదీలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేసింది.

నీట్ పీజీ పరీక్ష అనంతరం ఫలితాలు జూలై 15 వ తేదీన ప్రకటిస్తామని పేర్కొంది. ఆగస్టు 5వ తేదీ నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు అడ్మిషన్ల కోసం కౌన్సిలింగ్ జరగనుంది. సెప్టెంబర్ 16 నుంచి కొత్త అకాడమిక్




సెషన్ ప్రారంభం అవుతుందని స్పష్టం చేసింది. కాగా మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించడానికి ప్రతియేట నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పీజీ పరీక్షను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే.

**నీట్ యూజీ 2024 పూర్తి షెడ్యూల్ ఇదే..**

నీట్ యూజీ 2024 పరీక్ష తేదీ: జూన్ 23, 2024.

ఫలితాల ప్రకటన తేదీ: జూలై 15, 2024.

కౌన్సెలింగ్ తేదీలు: ఆగస్టు 5, 2024 నుంచి అక్టోబర్ 15, 2024 వరకు

అకడమిక్ సెషన్ ప్రారంభం: సెప్టెంబర్ 16, 2024.

కాలేజీల్లో ప్రవేశాలకు చివరి తేదీ: అక్టోబర్ 21, 2024

**పేపర్ లీక్ .....బీహార్ డీఎస్సీ పరీక్ష రద్దు!**

బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్షల ప్రశ్నపత్రం లీక్ అయింది. పరీక్ష ప్రారంభానికి ముందే ఈ ప్రశ్నపత్రాలు కొందరు వ్యక్తుల చేతిల్లోకి వచ్చినట్లు సమాచారం. దీంతో మార్చి 15న రెండు షిఫ్టుల్లో జరిగిన టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష 2024లను రద్దు చేస్తున్నట్లు బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఈ పరీక్షలకు సంబంధించి కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని కమిషన్ తెలిపింది.

**ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ప్రిలిమ్స్ ఫలితాలు త్వరలో వెల్లడి!**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. ప్రాథమిక పరీక్షకు సంబంధించిన ఫలి తాలు వారం రోజుల్లో వెలువడనున్నట్లు ఏపీపీఎస్సీ సభ్యుడు పరిగె సుధీర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మెయిన్ పరీక్షకు 1:100 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షకు 4,83,525 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 4,63,517 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. పరీక్షకు 87.17 శాతం మంది హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 897 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్ ఫలితాల తర్వాత రాష్ట్రంలో నిర్వహించనున్న ఎన్నికల అనంతరం మెయిన్స్ నిర్వహించే అవకాశం ఉంది.

**గ్రూప్-1 ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష ప్రిలిమ్స్ పరీక్ష మార్చి 17న జరిగింది. ఇప్పటికే ప్రాథమిక ఆన్సర్ కీ కూడా విడుదల చేశారు. దీనిపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ విడుదల చేస్తారు. ఆపై గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ 2018..**

**సింగిల్ జడ్జి తీర్పుపై స్టే విధించిన హైకోర్టు**

ఏపీపీఎస్సీ 2018 గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేస్తూ మార్చి 13వ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటికే ఆయా ఉద్యోగాలలో ఉన్న ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడుతూ, ఈ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. దీనిని విచారించిన హైకోర్టు గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులపై పాక్షిక స్టే విధించింది. ఈ క్రమంలో తదుపరి ఆదేశాలు వచ్చేం తవరకు ఉద్యోగులు తమ తమ ఉద్యోగాల్లో కొనసాగు తారని స్పష్టం చేసింది.

ఏపీలో 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ ద్వారా 167 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడుసార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టుని ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేశామని ఏపీపీఎస్సీ బోర్డు వాదనలు వినిపించింది. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో.. ఆ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన వారిలో ఆందోళన మొదలైంది. అయితే ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ బోర్డు సమర్పించింది. తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేశారు.

**ఏపీ ఎంట్రన్స్ టెస్టుల షెడ్యూల్‌లో మార్పులు**

ఏపీ ఎంట్రన్స్ టెస్టుల షెడ్యూల్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. వచ్చే ఎన్నికల దృష్ట్యా ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఏపీఈఏపీసెట్-2024 పరీక్షలు వాయిదా పడ్డాయి. మే 13న జరగాల్సిన పరీక్షలను 16వ తేదీకి వాయిదా వేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం మే 16, 17వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగనున్నాయి. మే 18 నుంచి 22 వరకు ఇంజనీరింగ్ రాత పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే ఏపీ పీజీసెట్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. జూన్ 3వ తేదీకి బదులు 16వ తేదీకి పీజీసెట్ పరీక్షను వాయిదా వేశారు.

**వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల ఫలితాలు విడుదల..**



తెలంగాణ రాష్ట్రం వెటర్నరీ, పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల జాబితాను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (క్లాస్-ఏ)- 170 పోస్టులు.. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (క్లాస్-బి)- 15 పోస్టులు భర్తీ కానున్నాయి. గతేడాది జులైలో రాత పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. అభ్యర్థులు వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in లో చూడొచ్చు.

**తెలంగాణ టెట్ షెడ్యూల్**

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TS TET) 2024 నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ తాజాగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు మార్చి 27వ తేదీ నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మే 20వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహించనుంది. ఈ టెట్ పరీక్షను 11 జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తారు. మే 15వ తేదీ నుంచి తెలంగాణ టెట్ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. మే 20వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరుగుతాయి. ప్రతి రోజు రెండు సెషన్లలో ఈ ఎగ్జామ్స్ ఉంటాయి. పరీక్షా సమయం 2.30 గంటలు. తెలంగాణ టెట్ ఫలితాలను జూన్ 12వ తేదీన ప్రకటిస్తారు. పరీక్ష విధానం: టెట్‌లో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 150 మార్కులు. జనరల్ కేటగిరీలో 90, బీసీలు-75, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 60 మార్కులు సాధిస్తే అర్హత పొందొచ్చు. వారే టీఆర్‌టీ రాసేందుకు అర్హులవుతారు. టెట్ మార్కులకు 20 శాతం, టీఆర్‌టీలో వచ్చిన మార్కులకు 80 శాతం వెయిటేజీ ఇచ్చి అభ్యర్థులకు తుది ర్యాంకు నిర్ణయిస్తారు.

**ముఖ్యమైన తేదీలు :**

దరఖాస్తులు ప్రారంభం తేదీ: మార్చి 27, 2024

దరఖాస్తులకు చివరితేదీ : ఏప్రిల్ 10, 2024

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రారంభం: మే 15 నుంచి

పరీక్షల తేదీలు : మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ జరుగుతుంది.

పరీక్షల ఫలితాలు విడుదల తేదీ: జూన్ 12, 2024

అభ్యర్థులు పూర్తి వివరాలను https://schooledu.telangana.gov.in/ISMS వెబ్‌సైట్ చూడొచ్చు.

**వైద్య ఆరోగ్యశాఖలో 5,348 పోస్టుల భర్తీ**

తెలంగాణలోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 5,348 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య ఆరోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా ఐపీఎం, ఈఎంఈ, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో ఈ ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. రాష్ట్రంలోని జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన క్రమంలో వాటిలో బోధనా సిబ్బందిని నియమించేందుకు వైద్యారోగ్య సిద్ధమైంది. మెడికల్ కాలేజీల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు ఇలా అన్ని పోస్టులను భర్తీ చేయనున్నారు. భర్తీ చేసే పోస్టుల్లో 1,988 మంది స్టాఫ్ నర్సులు, 1,014 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 764 మంది ల్యాబ్ టెక్నీషి యన్లు, 596 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు తది తరాలు ఉన్నాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య సేవలు రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంహెచ్ ఎస్ఆర్‌బీ) ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుంది.

**హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాళీల భర్తీ**

తెలంగాణ రాష్ట్ర గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో (బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు) ఖాళీల భర్తీకి 2022 డిసెంబర్ 22వ తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 581 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, వార్డెన్, మ్యాట్రన్, మహిళా సూపరింటెండెంట్ తదితర ఖాళీలను భర్తీ చేయనున్నారు. డిగ్రీతో పాటు బీఈడీ/డీఈడీ అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

# GENERAL ENGLISH for All Competitive Exams

## Practice Questions

**1. Nobody bought these books.**
**The passive form it is :**
1.These books were bought by nobody.
2. Those books were not bought.
3. These books were bought.
4. These books were not bought.

**2. My father said to him, "Where are you going now?"**
**It can be reported as:**
1. My father told him that he was going then.
2. My father asked him where was he going then.
3. My father asked him where he was going then.
4. My father asked him where were you going then.

**3. Words that have the same spelling, same pronunciation but differ in meaning are :**
1. Antonyms 2. Homonyms
3. Synonyms 4. Homophones

**4. Playing cricket, I went to sleep.**
**'Playing' in the above sentence is :**
1. a gerund
2. a present participle
3. a continuous tense adjective
4. a verbal noun

**5. I am a teacher. The structure of the above sentence is:**
1. Subject + Helping verb + Object
2. Subject + Main Verb + Object Complement
3. Subject + Main Verb + Subject Complement
4. Subject + Helping Verb + Complement

**6. Inform me <u>when you came to school</u>.**
**The underlined part is :**
1.ANoun clause 2.an Adverbial clause
3.anAdjectiveclause4.the Main Clause

**7. One of the following is not the suffix of Adjectives. Identify it.**
1.-ly 2. -ing
3. -dom 4. -less

**8. Choose the verb in passive voice among the following**
1.have drunk 2.is being written
3. will have been going
4. were singing

**9. Choose the grammatically correct sentences .**
1. No other players in the world are as great as Sachin Tendulkar.
2. Very few players in the world is as popular as M.S. Dhoni.
3. Sachin Tendulkar is greater than many other player on the world.
4. M.S. Dhoni is more popular than many other players in the world.

**10. We enjoyed ourselves in the party.**
**'Ourselves' in the above sentence is a/an.**
1. Compound personal pronoun
2. emphatic pronoun
3. relative pronoun
4. distributive pronoun

**11.Choose the correct sentence.**
1.Had Kohli not played well, India would not have won the match.
2. Had Kohli played well, India would have lost the match.
3. Hadn't Kohli played well, India would not have lost the match.
4. Had Kohli not played well, India would have won the match.

**12.Find out the part of the sentence that has an error.**
This question is / the best /of the two.
(A) (B) (C)
/ No error (D)
1.(D) 2. (C) 3.(B) 4. (A)

**13. I was _________ because the film was ___________**
Choose the correct answer to complete the sentence.
1. boring, boring 2. boaring, boared
3. bored, boring 4. boared, boared

**14. Who wrote this question?**
This can be understood as:
1.By whom this question was written ?
2. Whom was this question written?
3. Who was this question written by?
4. Who was this question written?

**15.Choose the sentence that has an interrogative adverb in it.**
1. Why are you coming?
2. Whom did they meet yesterday?
3. Whose book is this?
4. Which is your mobile?

**16.Choose the correct plural noun among the following.**
1. brother - in - laws
2. brothers- in-laws
3. brother - ins-laws
4. brothers - in - law

**17.__________knowledge is a dangerous thing.**
1. little 2. A little
3. The little 4. The few

**18.Karthik ______________him since last year.**
1. didn't meet 2. hadn't met
3. hasn't met 4. was not met

**19.Pick out the correct sentence among the following.**
1. No sooner I had opened the door than the dog entered the room.
2. No sooner had I opened the door than the dog entered into the room.
3. Hardly had I opened the door when the dog entered the room.
4. I hardly had opened the door when the dog entered the room.

**20.She is a beautiful girl.**
'Is' in the above sentence is:
1. a helping verb
2. primary auxiliary verb
3. an objective verb
4. a lexical verb

**21.We have a house.**
'Have' in the above sentence is:
1. a non-finite verb 2. a helping verb
2.a transitive verb 4. a finite verb

**22. The film ________ next week.**
1. will release 2. will have released
3. will be released
4. will have been released

**23. We ought to respect our elders, ___________?**
1. shouldn't we 2. mustn't we
3. oughtn't to we 4. mightn't we

**24. Man is the only animal __________invents new things.**
1. who 2. which
3. that 4. all the above

**25. Choose the word that can't be used as a subject.**
1. Yours 2. Mine
3. Ours 4. Him

**26.Choose the possessive word that can't be used before a noun.**
1. Its 2. Ours 3. His 4. Her

**27.Let her book tickets. The structure of the above sentence is:**
1. Verb + possessive adjective + noun + noun
2. Verb + objective pronoun + verb + noun
3. Verb + possessive pronoun + noun + noun
4. Verb + possessive pronoun + Verb + noun

**28._______ are good teachers.**
1. You, he and me
2. I, you and he 3. You, I and he
4. You, he and I

**29.Which of the following statements is true?**
1. Adjectives can come after a noun.
2. Some adjectives can come only after a noun.
3. Adjectives can't be placed anywhere in a sentence.
4. Adjectives can come after a main verb.

**30.Which of the following is not an adjective?**
1. Friendly 2. Lovely
3. Nicely 4. Lonely

**31.Choose the sentence in which the word 'FAST' has been used an adverb.**
1. Himadas is a fast runner.
2. We fast on Fridays.
3. Himadas runs very fast.
4. Shami is a fast bowler.

**32.Rashmika is much prettier than Samantha.**
**'Much' in the above sentence is a/an**
1. indefinite pronoun
2. qualitative adjective
3. quantitative adjective
4. adverb of degree

**33. I don't like English.**
**I don't like Mathematics.**
The above sentences can be combined by using.
1. As 2. And
3. Either…or 4. Neither … Nor

**34. Mahesh is quite rich, ________ he is unhappy.**
1. and 2. yet 3. so 4. or

**35. Choose the interjection that indicates "attracting attention".**
1. Oho! 2. Oops! 3. Hist! 4.Ah!

**36. "Ahem!" can be used:**
1. to indicate happiness
2. clearing throat
3. to acknowledge a mistake
4. To scare someone

**37. The T20 world cup starts next year.**
**The above sentence indicates:**
1.Present tense, present time, completed action
2. Present tense, future time, incompleted action
3. Future tense, future time, completed action
4. Future tense, future time, incompleted action

**38.I _______ Anantapur by tomorrow.**
1. will reach 2. will be reached
3. will have reached
4. will have been reached

**39.She _________clothes for 40 minutes before the power went off.**
1. has been washing
2.had been washing
3.will be washing
4. would be washing

**40.Choose the simple sentence from the following.**
1. Having done homework, he went out to take class as a teacher.
2. All that glitters is not gold.
3. I think it will rain this evening.
4. Satish, who has encouraged me, is a well-known columnist.

### ANSWERS

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.4 | 2.3 | 3.2 | 4.2 | 5.3 | 6.1 |
| 7.3 | 8.2 | 9.4 | 10.1 | 11.1 | 12.3 |
| 13.3 | 14.3 | 15.1 | 16.4 | 17.2 | 18.3 |
| 19.3 | 20.4 | 21.4 | 22.3 | 23.1 | 24.3 |
| 25. 4 | 26.2 | 27.2 | 28. 4 | 29.3 | 30.3 |
| 31.3 | 32.4 | 33.4 | | | |
| 34.2 | 35.3 | 36.1 | | | |
| 37.2 | 38. 3 | 39.2 | | | |
| 40.1 | | | | | |



**Karthik Nitturu**
English Faculty
Anantapur

## APPSC Recent Question Paper, Gr-I Prelims

# GENERAL STUDIES

**ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3- 2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని Indian Polity ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం. ముందుగా ప్రశ్నలకు జవాబులు గుర్తించి, కీ తో వాటిని సరిచూసుకోండి. దీని ఆధారంగా పోటీ పరీక్షలకు మీ ప్రిపరేషన్‌ను మెరుగు పరుచుకోండి...**

(గత వారంతరువాయి...)

**కాన్‌స్టిట్యూషన్,పాలిటీ, సోషల్ జస్టిస్ & ఇంటర్‌నేషనల్ రిలేషన్స్**

**31. విప్ కార్యాలయానికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. భారత రాజ్యాంగంలో పేర్కొనబడనప్పటికీ, 'విప్' కార్యాలయం, పార్లమెంటు (సౌకర్యాలు) చట్టం, 1998లో గుర్తింపు పొందిన పార్టీలు మరియు సమూహాల నాయకులు మరియు చీఫ్ విప్‌ల ద్వారా సభా నియమాలలో పొందుపరచబడింది.
2. లోక్‌సభలో ప్రభుత్వ పార్టీ చీఫ్ విప్ పాత్రను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి నిర్వహిస్తారు.
3. అన్ని రాజకీయ పార్టీలు, అధికార లేదా ప్రతిపక్ష పార్టీలకు పార్లమెంటులో వారి స్వంత విప్‌లు ఉంటాయి.
4.చీఫ్ విప్ సభా నాయకుడికి బాధ్యత వహించడు, అయితే చీఫ్ విప్ పదవికి అతన్ని/ఆమెను నియమించిన పార్టీ నాయకుడికి మాత్రమే బాధ్యత వహిస్తాడు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 1 మరియు 4　2. 3 మాత్రమే
3. 2 మరియు 3　4. 2 మరియు 4

**32. పబ్లిక్ బిల్లు మరియు ప్రైవేట్ బిల్లు మధ్య ఉన్న వ్యత్యాసాల సందర్భంలో చెల్లుబాటు అయ్యే ప్రకటన / ప్రకటనలను ఎంచుకోండి.**

1. ప్రతిపక్షంలో కూర్చున్న పార్లమెంటు సభ్యుడు ప్రవేశపెట్టిన మరియు సభ ఆమోదించిన ఒక ప్రయివేటు బిల్లును సంప్రదింపుల కోసం న్యాయ శాఖకు సూచించవలసి ఉంటుంది.
2. పబ్లిక్ బిల్లును ఎల్లప్పుడూ మంత్రి లేదా ప్రభుత్వ పార్టీ సభ్యుడు పార్లమెంటులో ప్రవేశపెడతారు.
3. ఒక ప్రయివేటు బిల్లు ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబించదు. కానీ సభ ఆమోదం పొందిన తర్వాత, ఒక ప్రైవేట్ బిల్లు ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబిస్తుంది.
4. పబ్లిక్ బిల్లులు మరియు ప్రైవేటు బిల్లులు, వాటి మధ్య వ్యత్యాసాలతో సంబంధం లేకుండా, ఒకే సాధారణ విధానం ద్వారా నిర్వహించబడతాయి సభలో ఒకే దశల ద్వారా ఆమోదించబడాలి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 2 మరియు 3　2. 1,3 మరియు 4
3. 1 మాత్రమే　4. 4మాత్రమే

**33. కింది వాటిలో ఏ రాష్ట్ర బిల్లు / బిల్లులు రాష్ట్రపతి పరిశీలనకు తప్పనిసరిగా రిజర్వ్ చేయబడాలి?**

1. రాష్ట్ర విధానానికి సంబంధించిన కొన్ని ఆదేశిక సూత్రాలను అమలు చేయడానికి ప్రతిపాదించే బిల్లు.
2. ముందుగా రాష్ట్రపతి ఆమోదం అవసరమయ్యే బిల్లు. అయితే అది ఆర్టికల్ 304 ప్రకారం పొందబడలేనిది.
3.ఆర్టికల్ 288లోని నిబంధనలనుకల్గియుండే బిల్లు.
4. ఉమ్మడి జాబితా ప్రవేశాలలో ఒకదానికి చెందిన నిబంధనను అమలు చేయాలని కోరుతూ బిల్లు, అయితే ఇది ఏదైనా కేంద్ర చట్టానికి విరుద్ధం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. 1 మరియు 4　2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే　4. 1 మరియు 3

**34. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్-జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) కార్యాలయానికి సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. రాజ్యాంగంలో పేర్కొన్న విధానానికి అనుగుణంగా రాష్ట్రపతి మాత్రమే కాగ్‌ని తొలగించవచ్చు కానీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి వలె కాగ్‌ని పదవి నుండి అభిశంసించవచ్చని దీని అర్థం కాదు.
2. కొన్ని పబ్లిక్ కార్పోరేషన్‌లు ప్రైవేట్ ప్రొఫెషనల్ ఆడిటర్‌ల ద్వారా ప్రత్యేకంగా ఆడిట్ చేయబడతాయి మరియు కాగ్‌కి అస్సలు ప్రమేయం ఉండకపోవచ్చు.
3. కాగ్ చట్టపరమైన, నియంత్రణ మరియు యాజమాన్య ఆడిట్‌ను నిర్వహించగలదు కానీ పనితీరు ఆడిట్ కాదు.
4. కాగ్ నియామకానికి భారత్ రాజ్యాంగం ఎలాంటి ప్రమాణాలను పేర్కొనలేదు.

పై ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 1 మరియు 3　2. 4 మాత్రమే
3. 2 మరియు 3　4. 2 మరియు 4

**35. వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్‌టి) కౌన్సిల్‌కు సంబంధించి క్రింది వాటిలో ఏ ప్రకటన/ప్రకటనలు చెల్లుబాటు అవుతాయి?**

1. జిఎస్‌టి కౌన్సిల్ ఒక చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడినది. కానీ తరువాత రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ సమాఖ్య సంస్థగా మార్చబడింది.
2. కౌన్సిల్ సభ్యునిగా ఒక వ్యక్తిని నియమించడంలో ఏదైనా లోపం ఏర్పడినపుడు జిఎస్‌టి కౌన్సిల్ యొక్క కార్యకలాపాలు చెల్లుబాటు కావు.
3. జిఎస్‌టి సమస్యలపై రెండు కంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య ఏదైన వివాదం తలెత్తితే, జిఎస్‌టి కౌన్సిల్‌ను పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తీర్పు చెప్పేలా సూచించాలి.
4. జిఎస్‌టి కౌన్సిల్ టర్నోవర్ యొక్క ప్రారంభ (థ్రెషోల్డ్) పరిమితిపై కేంద్రం మరియు రాష్ట్రాలకు సిఫార్సులు చేయవలసి ఉంటుంది, దానికంటే తక్కువ వస్తువులు మరియు సేవలను జిఎస్‌టి నుండి మినహాయించవచ్చు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 2 మరియు 3　2. 1 మరియు 4
3. 4 మాత్రమే　4. 2 కేవలం

**36. భారత ఎన్నికల కమిషన్‌కు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. భారత రాజ్యాంగం పదవీ విరమణ చేస్తున్న ఎన్నికల కమిషనర్‌లను ప్రభుత్వం ఎటువంటి తదుపరి నియామకం చేయకుండా నిషేధించినది.
2. అనూప్ బరన్వాల్ కేసు (2023)లో, పదవి నుండి తొలగించే విషయంలో ప్రాంతీయ కమిషనర్‌లను ఎన్నికల కమిషనర్లతో ప్రధాన ఎన్నికల కమిషనర్ కాకుండా) సమానంగా పరిగణించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.
3. ప్రారంభమైనప్పటి నుండి ఎన్నికల సంఘం బహుళ సభ్యుల సంఘంగా పనిచేసింది.
4. భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల పర్యవేక్షణ, దిశానిర్దేశం మరియు నియంత్రణ అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉంది.

పై ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 2 మరియు 3　2. 4 మాత్రమే
3. 2 మాత్రమే　4. 1, 2 మరియు 4

**37. కేంద్ర-రాష్ట్ర సంబంధాల విషయంలో క్రింద ప్రకటన / ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాష్ట్రపతి తొలగింపునకు అనుసరించే విధానాన్ని గవర్నర్ల అభిశంసనకు కూడా వర్తింపజేయాలని పుంఛీ కమిషన్ సిఫార్సు చేసింది.
2. రాష్ట్రపతి పాలన విధించబడిన రాష్ట్రానికి సంబంధించి రాష్ట్ర జాబితాలోని ఏదైనా అంశానికి సంబంధించి పార్లమెంటు రూపొందించిన చట్టం, రాష్ట్రపతి పాలన ముగిసిన తర్వాత రాష్ట్ర శాసనసభ ద్వారా మళ్ళీ అమలు చేయబడదు.
3. అంతర రాష్ట్ర సంఘము ఏర్పాటుకు సిఫార్సు చేసిన మొదటిది సర్కారియా కమిషన్ కాదు.
4. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వస్తు సేవల పన్నుకు సంబంధించి పార్లమెంటు చట్టాలను రూపొందించడం అవసరమని ప్రకటించే తీర్మానాన్ని లోక్‌సభ మాత్రమే ఆమోదించగలదు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 3 మాత్రమే　2. 1 మరియు 3
3. 2,3మరియు 4　4. 1,3 మరియు 4

**38. కేంద్రం, రాష్ట్రాల మధ్య పన్ను రాబడి పంపిణీకి సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణీంచండి**

1. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 269 మరియు ఆర్టికల్ 270లో సూచించిన పన్నులు మరియు సుంకాలపై విధించిన సర్‌ఛార్జ్‌ల ఆదాయం కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య పంచబడుతుంది.
2. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 268ఏ మరియు ఆర్టికల్ 272 రెండూ ఒకే రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రద్దు చేయబడ్డాయి.
3. పెట్రోలియం క్రూడ్ అమ్మకంపై పన్నును కేంద్రం విధిస్తుంది. కానీ రాష్ట్రాలు వసూలు చేస్తాయి.
4. భారత రాజ్యంగంలోని ఆర్టికల్ 269కిందకి వచ్చే పన్ను వర్గాల నికర ఆదాయం, భారత కన్సాలిడేటెడ్ ఫండ్‌లో భాగం కాదు.

పై ప్రకటన / ప్రకటనలలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 2 , 4　2. 4　3. 3　4.1 మరియు 3

**39. భారతదేశంలోని మానవ హక్కుల కమిషన్‌లకు సంబంధించి క్రింది ప్రకటన/ ప్రకటనలలో సరైనవి?**

1. కేంద్రపాలిత ప్రాంతం లడఖ్‌లో మానవ హక్కులకు సంబంధించిన విధులను చేపట్టే పాత్రను కేంద్రప్రభుత్వం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు అందజేయవచ్చు.
2.మానవ హక్కులకు సంబంధించి జ్ఞానం లేదా ఆచరణాత్మక అనుభవం ఉన్న వర్గం క్రింద ఇద్దరు వ్యక్తులను మాత్రమే జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా నియమించగలరు.
3. నిరూపితమైన దుష్ప్రవర్తన కారణంగా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌ను రాష్ట్రపతి తొలగించవచ్చు. అయితే ఈ విషయంలో రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని తెలుసుకోవాల్సి ఉంది.
4. మానవ హక్కుల ఉల్లంఘన చర్యకు పాల్పడినట్లు ఆరోపించిన తేదీ నుండి రెండేళ్ళ గడువు ముగిసిన తర్వాత జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఏ విషయంలోనైనా విచారణ చేసే అధికారం లేదు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. ఏదీ లేదు　2. 3 మరియు 4
3. 4 మాత్రమే　4. 1, 2 మరియు 3

**40. పునర్విభజన కసరత్తుకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏవి సరిగ్గా ఆపాదించ బడుతాయి?**

1. ఒక మనిషి, ఒక ఓటు అనే సూత్రం పునర్విభజన అమలు అవసరాన్ని పునరుద్ఘాటిస్తుంది.
2. ఎంపిక చేసిన కొన్ని రాష్ట్రాలు లేదా కేంద్ర పాలిత ప్రాంతం (యుటి)లలో పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన ప్రయోజనం కోసం భారత ప్రభుత్వం పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయవచ్చు.
3. పునర్విభజన కమిషన్ ప్రాదేశిక పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను మాత్రమే సిఫారసు చేయగలదు. కానీ షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సీట్ల రిజర్వేషన్ పై సిఫారసు చేయదు.
4. భారత పునర్విభజన కమిషన్ నోడల్ మంత్రిత్వ శాఖ చట్టం మరియు న్యాయ మంత్రిత్వశాఖ.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 1,2 మరియు 4　2. 2 మరియు 3
3. 4 మాత్రమే　4. 1,3 మరియు 4

**41. భారతదేశ విదేశాంగ విధానానికి సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. భారతదేశం యొక్క యాక్ట్ ఈస్ట్ పాలసీ వాస్తవానికి ఆర్థిక చొరవగా భావించబడింది. కానీ తరువాత రాజకీయ, వ్యూహాత్మక మరియు సాంస్కృతిక కోణాలలోకి విస్తరించింది.
2. ఇండియా - మధ్య ఆసియా శిఖరాగ్ర సదస్సు యంత్రాంగం యొక్క సంస్థాగతీకరణతో కనెక్ట్ సెంట్రల్ ఆసియా పాలసీ ముందుకు తీసుకు వెళ్ళబడింది.
3. ప్రాంతంలో అందరికీ భద్రత మరియు వృద్ధి (సాగర్) విధానం కింద, తూర్పు ఆసియా ప్రాంతంలోని దేశాలతో దీర్ఘకాలిక సహకారాన్ని ఏర్పరచుకోవడం కోసం డిఆర్‌డిఓ సముద్ర మరియు అనుబంధ ఇంటర్ డిసిప్లినరీ ట్రైనింగ్ & రీసెర్చ్ ఇనీషియేటివ్ (మైత్రి)ని ప్రారంభించింది.
4. భారతదేశం యొక్క థింక్ వెస్ట్ పాలసీ అనేది విద్య ,రక్షణ రంగాలలో సంబంధాలను బలోపేతం చేయడానికిపాశ్చాత్యపారిశ్రామికదేశాలకు చేరువైంది.

పై ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 1 మరియు 2　2. 1,3 మరియు 4
3. 2 మరియు 3　4. 3 మరియు 4

**42. క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏవి భారతదేశానికి సంబంధించిన భద్రతా సమస్యలు/అభివృద్ధి యొక్క స్వభావాన్ని ఉత్తమంగా వివరించగలవు?**

1. హంబన్‌తోట డెవలప్‌మెంట్ జోన్ అభివృద్ధిని పాకిస్తాన్ నిధులు సమకూర్చే నియంత్రణ విధానంగా చూడవచ్చు.
2. ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవును నిర్మించడంలో భారతదేశం యొక్కమద్దతు యెమెన్‌లోని చైనీస్ నిధులతో కూడిన గ్వదర్ పోర్టును సమతుల్యం చేయడానికి వ్యూహాత్మక చర్యగా ఉపయోగపడుతుంది.
3. ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్ (ఐఓఆర్ఏ) అనేది ఆసియా మరియు పసిఫిక్ కోసం ఆర్థిక సామాజిక కమిషన్ (ఇఎస్‌సిఏపి) యొక్క పొడిగింపు మరియు సముద్ర భద్రతకు వేదికగా పనిచేస్తుంది.
4. మలబార్ బలప్రదర్శన, చతుర్భుజ భద్రతా సంభాషణ తో అనుసంధానించబడింది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 4 మాత్రమే　2. 2 మరియు 3
3. ఏదీ లేదు　4. అన్నీ

**43. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంలో క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. ప్రధానమంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ్ యోజన (పిఎమ్-అజయ్) లక్ష్యం అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా యస్‌టి వర్గాల పేదరికాన్ని తగ్గించడం.
2. ప్రధాన్ మంత్రి శ్రమ యోగి మాన్-ధన్ యోజన (పిఎమ్-ఎస్‌వైఎమ్) క్రింద, లబ్దిదారుడు, రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా నెలవారీ సహకారం చెల్లించాలి.
3. ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్ కార్యక్రమం కింద సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) అనేది కీలకమైన పనులను అమలుపరిచే సంస్థ.
4.పౌర సేవకులలో క్రియాత్మక మరియు ప్రవర్తనా సామర్థ్యాలను సృష్టించేందుకు ఉద్దేశించిన ఎనిమిది మూలస్తంభాలను మిషన్‌కర్మయోగి కలిగి ఉంటుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 , 4 2. 1,2 , 3 3. అన్నీ 4. 2 కేవలం

**44. బడ్జెట్ అమలు సందర్భంలో, క్రింది ప్రకటన/ ప్రకటనలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతుంది?**

1. కేటాయింపు బిల్లు (ద్రవ్య వినిమయ బిల్లు) స్వయంచాలక రద్దు నిబంధనను కలిగి ఉంటుంది.
2. ఫిబ్రవరి చివరి రోజు నుండి ఫిబ్రవరి మొదటి తేదీ వరకు బడ్జెట్ సైకిల్ రీ-షెడ్యూలింగ్ తర్వాత ఓట్ ఆన్ అకౌంట్ అనే నిబంధన అసమర్థంగా మారింది.
3. ఫైనాన్స్ బిల్లు విషయంలో పన్నును తిరస్కరించడానికి లేదా తగ్గించడానికి సవరణలు తరలించబడవు.
4. భారత కన్సాలిడేటెడ్ ఫండ్ పై విధించిన వ్యయం గురించి మాత్రమే చర్చించవచ్చు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4　2. 1 మరియు 3　3. 2 మాత్రమే　4. 4 మాత్రమే

**45. భారత రాష్ట్రపతి వీటో అధికారానికి సంబంధించి, క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. భారత రాష్ట్రపతికి మనీ బిల్లుల విషయంలో సస్పెన్సివ్ వీటో ఉంది కానీ ఫైనాన్స్ బిల్లుల విషయంలో కాదు.
2. భారత రాష్ట్రపతి అన్నీ సమయాల్లో ప్రభుత్వ బిల్లులకు సంబంధించి సంపూర్ణ వీటోను వినియోగించుకోవచ్చు.
3. భారత రాష్ట్రపతి పాకెట్ వీటోను నిరవధికంగా అనుభవిస్తారు. అయితే అమెరికన్ ప్రెసిడెంట్ క్వాలిఫైడ్ వీటోని కలిగి ఉంటారు.
4. భారత రాష్ట్రపతికి ఇవ్వబడిన వీటో అధికారం యొక్క లక్ష్యం రాష్ట్రపతి కార్యాలయం మరియు పార్లమెంటు అధికారం మధ్య చెక్‌లను మరియు బ్యాలెన్స్‌ల వ్యవస్థను నిర్ధారించడం.

కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే　2. 1,2 మరియు 4
3. 3 మరియు 4　4. 2 కేవలం.

APPSC Group -1 Prelims General Studies

# INDIAN POLITY

Previous Paper

**46. భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలుకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. ఇది ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కారణంగా న్యాయ సమీక్ష నుండి దానిలో చేర్చబడిన కేంద్ర మరియు రాష్ట్ర చట్టాలను రక్షించడానికి ఉద్దేశించబడినది.
2. ఇందులో పొందుపరచబడిన ఎంట్రీలు కేవలం భూ సంస్కరణలు మరియు జమీందారీ వ్యవస్థ రద్దు అంశానికి మాత్రమే పరిమితం కాలేదు.
3. ఆర్టికల్ 31బి తిరోగమన ప్రభావంను కలిగి ఉంది, అయితే ఇది ఐఆర్ కోయెల్హో కేసు (2007) తర్వాత పనిచేయడం ఆగిపోయింది.
4. ఇందలో పొందుపరచబడిన ఎంట్రీలు కేంద్ర ప్రభుత్వ అధికారం ద్వారా మాత్రమే చేయబడతాయి.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 2 మరియు 4  2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4  4. 1 మరియు 2

**47. టెరిటరీ ఆఫ్ ఇండియా మరియు యూనియన్ ఆఫ్ ఇండియా క్రింద ఏ కారణం / కారణాల వల్ల రెండు విభిన్నమైన మరియు భిన్నమైన వ్యక్తీకరణలు?**

1. యూనియన్ ఆఫ్ ఇండియా కేవలం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలను కలిగి ఉంటుంది, అయితే భారత భూభాగం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు భవిష్యత్తులో ఏ సమయంలోనైనా భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకోగల ఆ భూభాగాలను కలిగి ఉంటుంది.
2. యూనియన్ ఆఫ్ ఇండియా అనే వ్యక్తీకరణ భారత రాజ్యాంగంలో ప్రస్తావించబడినది. కానీ భారత భూభాగం అనే వ్యక్తీకరణ భారత రాజ్యాంగంలో ఎక్కడా లేదు.
3. భారత రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ కేవలం యూనియన్ ఆఫ్ ఇండియాకు సంబంధించినది కానీ భారత భూభాగం కాదు.
4. కేంద్రపాలిత ప్రాంతాలు భారత భూభాగం అనే వ్యక్తీకరణ ద్వారా కవర్ చేయబడ్డాయి, యూనియన్ ఆఫ్ ఇండియా అనే వ్యక్తీకరణ ద్వారా కాదు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మాత్రమే  2. 4 మాత్రమే
3. 1 మరియు 4  4. 1,2 మరియు 3

**48. భారతీయ రాజకీయాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో దేనిని మీరు సమానత్వంని సూచిస్తూ తగిన ఆలోచనగా అంగీకరిస్తారు?**

1. ఎ.వి. డైసీ ద్వారా భావన, సమానత్వం యొక్క ప్రాధాన్యత రాజ్యాంగం ద్వారా కాకుండా న్యాయ స్థానాలచే పరిరక్షించబడుతుంది, నిర్వచించబడింది మరియు అమలు చేయబడుతుంది.
2. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వం అనే భావనను మాత్రమే కలిగి ఉంది. కానీ చట్టాల సమాన రక్షణ భావన ప్రస్తావించలేదు.
3. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 194 మరియు ఆర్టికల్ 361ఎ భారతదేశంలో సమానత్వం సంపూర్ణం కాదనే వాస్తవాన్ని సూచిస్తుంది.
4. సమానత్వం యొక్క సిద్ధాంతం యోగ్యత యొక్క భేదాన్ని కలిగి ఉంటుంది కానీ బాలాజీ రాఘవన్ కేసు 1995 ద్వారా ప్రతిపాదించబడిన వంశపారంపర్య బిరుదులులేదా ప్రభువుల కారణంగా వ్యత్యాసం కాదు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మరియు 4  2. 1మరియు 3
3. 2 మరియు 3  4. 1 మరియు 4

**49. ప్రాథమిక విధులకు సంబంధించి క్రింది ప్రకటన/ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?**

1 భారతదేశంలో నివసించే విదేశీయులకు కూడా వర్తించే ఆర్టికల్ 51ఏ(అ) మినహా ప్రాథమిక విధులు కేవలం భారత పౌరులకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి.
2. పౌరుల ప్రాథమిక విధులపై వర్మ కమిటీ (1999) చట్టపరమైన నిబంధనల ఉనికితో సంబంధం లేకుండా ప్రాథమిక విధులను అమలు చేయాలని సిఫార్సు చేసింది.
3. కేశవానంద భారతి కేసు (1973)లో భారత సర్వోన్నత న్యాయస్థానం, అర్థం చేసుకోవటానికి సందిగ్ధంగా ఉన్న చట్టాల రాజ్యాంగబద్ధతను నిర్ణయించడానికి ప్రాథమిక విధులను ఉపయోగించవచ్చని పేర్కొంది.
4. సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ ఏదైనా ప్రాథమిక విధులను పాటించని పక్షంలో జరిమానాలను పరిగణనలోకి తీసుకోవాలని సిఫార్సు చేసింది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మరియు 4  2. 1 మరియు 2
3. 4 మాత్రమే  4. 2 మరియు 4

**50. ఆదేశిక సూత్రాలకు సంబంధించి సవరణల ద్వారా భారత రాజ్యాంగంలో క్రింది చేర్పులు/మార్పులు చేర్చబడిన సరైన కాలక్రమం ఏమిటి?**

1. ఆర్టికల్ 38కి సంబంధించిన రెండవ అంశాన్ని జోడించడం.
2. ఆర్టికల్ 45 యొక్క విషయం యొక్క మార్పు.
3. ఆర్టికల్ 43బి జోడింపు
4. ఆర్టికల్ 48ఎ జోడించడం.

కోడ్‌లను ఉపయోగించి సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,3,4,2  2. 4,1,2,3
3. 4,2,1,3  4. 1,4,2,3

**51. క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. 25వ రాజ్యాంగ సవరణ చట్టం 1971 కొత్త ఆర్టికల్ 31సిని చొప్పించింది, దీని మొదటి నిబంధన కేశవానంద భారతి కేసు 1973లో సుప్రీంకోర్టు చెల్లదని ప్రకటించింది.
2. మినర్వా మిల్స్ కేసులో సుప్రీంకోర్టు 1980 ఆర్టికల్ 31సి యొక్క రెండవ నిబంధన యొక్క పరిధిని పొడిగించడం కూడా చెల్లదని పరిగణించింది.
3. మినర్వా మిల్స్ కేసు 1980లో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులు మరియు ఆదేశిక సూత్రాల మధ్య సామరస్యం మరియు సమతుల్యత యొక్క ప్రాముఖ్యతను పరిగణించింది.
4. ప్రాథమిక హక్కులు మరియు ఆదేశిక సూత్రాలకు సంబంధించి ప్రస్తుత వివరణ, చమపాకన్ దొరైరాజన్ కేసు 1951లో సుప్రీంకోర్టు మొదటిగా ప్రతిపాదించిన సూత్రాన్ని పునరుద్ఘాటిస్తుంది.

పైన ఇచ్చిన ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?

1. 3 మరియు 4  2. 2,3 మరియు 4
3. 1,2 మరియు 4  4. 3 మాత్రమే

**52. రాజ్యాంగ సవరణ ప్రక్రియకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. పార్లమెంటు సభలోని ప్రైవేట్ సభ్యుడు రాష్ట్రపతి ముందస్తు అనుమతి తర్వాత మాత్రమే రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టగలరు.
2. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 మూడు రకాల సవరణలను అందిస్తుంది. సాధారణ మెజారిటీ, ప్రత్యేక మెజారిటీ మరియు సాధారణ మెజారిటీతో పాటు సగం రాష్ట్రాలకు ఆమోదం.
3.సాధారణ మెజారిటీతో పాటు సగం రాష్ట్రాలను ఆమోదించవాల్సిన సవరణల కోసం, అన్ని రాష్ట్రాల శాసన సభలు బిల్లుపై చర్చ తీసుకోవాల్సిన అవసరం లేదు.
4. రాష్ట్రాలలో శాసన మండలి ఏర్పాటు లేదా రద్దు కోసం చేసిన విధంగానే ఆర్టికల్ 368ని సవరించాలని పార్లమెంటును అభ్యర్థిస్తూ రాష్ట్ర శాసనసభలు తీర్మానాన్ని ఆమోదించవచ్చు.

పైన ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/సరైనవి?

1. 2 మరియు 4  2. 1,3 మరియు 4
3. 1 మరియు 3  4. 3 మాత్రమే

**53. రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణం గురించి క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. ప్రాథమిక నిర్మాణం యొక్క సిద్ధాంతం పార్లమెంటు చట్టం ద్వారా భారత రాజ్యాంగంలో పొందుపరచబడింది.
2. ప్రస్తుతం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ప్రకారం పార్లమెంట్ రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంపై ప్రభావం చూపకుండా రాజ్యాంగంలోని ఏదైనా భాగాన్ని సవరించవచ్చు.
3. రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకు ఉన్న పరిమిత అధికారం కూడా రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణంలో ఒక అంశం.
4.సంక్షేమ రాజ్యాన్ని నిర్మించాలనే ఆదేశం రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో ఒక అంశమని కుమార్ పద్మ ప్రసాద్ కేసు 1992లో సుప్రీం కోర్టు ప్రకటించింది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1,2 మరియు 3  2. 2,3 మరియు 4
3. 2 మరియు 3  4. 2 మరియు 4

**54. పార్లమెంటరీ అధికారాలకు సంబంధించి క్రింది వాటిలో సరైన ప్రకటన ఏది?**

1. పార్లమెంటరీ అధికారాలు అంటే పార్లమెంటులోని ప్రతి సభ సమిష్టిగా పొందే అధికారాలు, సభ్యులు వ్యక్తిగతంగా కాదు.
2. మందలింపు మరియు ఉపదేశాల ద్వారా ధిక్కారానికి పాల్పడినందుకు సభ్యులు మాత్రమే శిక్షించబడతారు కానీ బయటి వ్యక్తులు కాదు.
3. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అనే పదబంధం హౌస్ ఆఫ్ ది ధిక్కరణ (హౌస్ ఆఫ్ ది కంటెమ్ట్) కంటే విస్తృతమైన చిక్కులను కలిగి ఉంది.
4. పార్లమెంటు సమావేశాల సమయంలో సభ్యులను అరెస్టు చేయలేరు కానీ ఈ ప్రత్యేక హక్కు కేవలం సివిల్ కేసులలో మాత్రమే అందుబాటులో ఉంటుంది మరియు క్రిమినల్ కేసులు లేదా ప్రివెంటివ్ డిటెన్షన్ కేసులలో కాదు.

**55. లోక్‌సభతో రాజ్యసభకు సమాన హోదాను క్రింది ఏ ప్రకటన / ప్రకటనల ద్వారా వివరించవచ్చు?**

1. మనీ బిల్లుల పరిచయం మరియు ఆమోదం
2. కాగ్ నివేదికను పరిగణనలోకి తీసుకోవడం
3. ఉపరాష్ట్రపతి తొలగింపును ప్రారంభించడం.
4. రాష్ట్రపతి ద్వారా మూడు రకాల ఎమర్జెన్సీల ప్రకటనకు ఆమోదం

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 1,3 మరియు 4  2. 2 మరియు 4
3. అన్నీ  4. 2 కేవలం

**56. క్రింది ఆదాయ వనరులు/మూలాలలో ఏది పంచాయితీలకు ఇవ్వడానికి అర్హత / అర్హతను పొందింది?**

1. కేంద్రం నుండి రాష్ట్రాలకు కేటాయించబడిన పన్ను వసూళ్లను కేంద్ర ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా మళ్ళీ పంచాయితీలకు పంపిణీ చేయవచ్చు.
2. రాష్ట్ర ప్రభుత్వం నుండి రుణాలు.
3. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-1 ప్రకారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు లేకపోయినా పంచాయితీలకు తన స్వంత నిధులను పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంది.
4. ఐదవ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉన్న పంచాయితీల విషయంలో మాత్రమే అంతర్గత వనరుల ఉత్పత్తి సులభతరం చేయబడుతుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 1,2 మరియు 3  2. 2 మరియు 4
3. 2 కేవలం  4. ఏదీ లేదు.

**57. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్) పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ప్రకటన (ఎ) : సొంత వనరుల సేకరణకు సంబంధించి, ఇంటర్మీడియట్ మరియు జిల్లా స్థాయిలలోని పంచాయితీల కంటే గ్రామ స్థాయిలో పంచాయితీలు మెరుగ్గా ఉన్నాయి.

కారణం (ఆర్) : గ్రామ పంచాయితీలు వారి స్వంత పన్నుల హక్కును కలిగి ఉంటాయి, అయితే ఇతర రెండు అంచెలు అంతర్గత వనరుల ఉత్పత్తి కోసం టోల్‌లు, ఫీజులు , పన్నుయేతర రాబడిపై మాత్రమే ఆధారపడాలి.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్), (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం, మరియు (ఆర్) (ఎ)ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**58. బిల్లుల కాలదోషం వలన రద్దుకు సంబంధించి, క్రింది ప్రకటన/ ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. లోక్‌సభ బిల్లును ఆమోదించినా, రాజ్యసభలో బిల్లుపై ఇంకా చర్చ జరగకపోతే, అలాంటి బిల్లు రద్దయ్యేది కాదు.
2. సభల పున:పరిశీలన కోసం రాష్ట్రపతి తిరిగి పంపిన బిల్లు ముగియదు. అయితే, బిల్లు తిరిగి వచ్చే సమయానికి లోక్‌సభ రద్దు చేయబడి ఉండకూడదు.
3. ఉభయసభలు ఆమోదించినప్పటికీ రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న బిల్లు ముగియదు.
4. రాజ్యసభలో పెండింగ్‌లో ఉన్న కానీ లోక్‌సభ ఆమోదం పొందని బిల్లు కూడా రద్దు అవుతుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే  2. 1,3 మరియు 4
3. 2 మరియు 4  4. ఏదీ లేదు.

**59. లా కమిషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. ఇది రాజ్యాంగేతర పాక్షిక న్యాయ వ్యవస్థ
2. చట్టపరమైన పరిపాలనకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి తన అభిప్రాయాన్ని తెలియజేయడం దీని విధుల్లో ఒకటి.
3. దాని నివేదికలను పార్లమెంటుకు సమర్పించలేదు.
4. దానికదే స్వయంగా పరిశోధన చేపట్టడానికి స్వయంప్రతిపత్తి (సుమోటో) నిర్ణయాధికారం లేదు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3  2. 3 మాత్రమే
3. అన్నీ  4. 1,2 మరియు 4

**60.భారత రాజ్యాంగ పీఠిక / ప్రవేశికకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. పీఠికలో ఉపయోగించిన 'ప్రజాస్వామ్య' అనే పదం బ్రిటీష్ ఫాబియన్ సోషలిజం మరియు అమెరికన్ పాపులిజం కలయిక.
2. పీఠికలోని గణతంత్ర అనేపదం భారతదేశానికి ప్రధానమంత్రి అని పిలువబడే ఎన్నుకోబడిన అధిపతిని సూచిస్తుంది.
3. పీఠికలో వ్యక్తీకరించబడిన స్వేచ్ఛ సంపూర్ణమైనది లేదా అర్హత లేదు.
4. పీఠిక ఉపయోగించిన సౌభ్రాతృత్వం అనే పదం నిజానికి వ్యక్తి యొక్క గౌరవాన్ని మాత్రమే సూచిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మాత్రమే  2. 2 మరియు 3
3. 4 మాత్రమే  4. ఏదీ లేదు.

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 31)2 | 32)4 | 33)3 | 34)4 | 35)3 |
| 36)2 | 37)2 | 38)2 | 39)1 | 40)1 |
| 41)1 | 42)1 | 43)3 | 44)1 | 45)1 |
| 46)4 | 47)2 | 48)1 | 49)3 | 50)2 |
| 51)4 | 52)4 | 53)3 | 54)4 | 55)2 |
| 56)3 | 57)1 | 58)1 | 59)3 | 60)4 |

# ECONOMICS FOR EVERY ONE

## Academic and Competitive Exams APSET, RCET, NET Exams Specical

(Continued from last Week..)

**Cartel**

- Agreement where a group of producers collaborate to fix the price, or restrict the supply, of a good or service. Perhaps the best known example is the Organisation of the Petroleum Exporting Countries, or OPEC. Cartels among companies are often outlawed by government antitrust regulations because they restrict competition.

**Central bank**

- The institution at the heart of a country's financial system. It has many roles. Traditionally, it sets the level of short-term interest rates through its interactions with commercial banks. It uses rate changes to control inflation (often under an inflation targeting regime) and affect the level of economic output. More recently, central banks have attempted to affect long-term interest rates through quantitative easing. The central bank acts as a lender of last resort to protect the financial system from collapse; some central banks also act as regulators. Central banks also control foreign exchange reserves and can use these to intervene in the currency markets.

**Chicago school**

- A school of thought that emerged from the University of Chicago and was associated with belief in the free market, monetarism, and that people are rational, and act in their self-interest. Its leading exponents include Gary Becker, Ronald Coase and Milton Friedman. The school gained influence in the 1970s, as conservative politicians adopted its nostrums and the Keynesian post-war consensus broke down.

**Classical economics**

- The dominant school of thought in the late 18th and 19th centuries, as developed by Adam Smith and David Ricardo. It largely focused on the self-correcting nature of economies if left alone by governments and thus argued for a laissez faire approach and, thanks in part to the theory of comparative advantage, developed by Ricardo, a belief in free trade.

**Coase theorem**

- A concept, developed by Ronald Coase that deals with externalities. Coase thinks of the problem in terms of conflicting property rights such as the right of a factory to operate noisy machinery and the right of its neighbours to enjoy peace and quiet. If property rights are clearly delineated then, in the absence of transaction costs, bargaining should lead to an efficient outcome, such as the factory compensating its neighbours for the noise. Coase's work on externalities, along with that on the theory of the firm, won him a Nobel prize in 1991.

**Coase's theory of the firm (theory of the firm)**

- Ronald Coase, a British economist, tried to explain why companies exist in "The nature of the firm", a paper published in 1937. His answer was that markets can be expensive and fiddly to use, especially for non-standard goods. Rather than arrange contracts for each and every transaction, entrepreneurs set up firms and employ workers to do a range of tasks. This allows them to shift employees from one area to another as they see fit. The paper, along with his work on externalities and property rights, helped to win Coase the Nobel prize for economics in 1991.

**Collateral**

- An item pledged as security against a loan. An obvious example is a house or flat, which homeowners used as collateral when taking out a mortgage. In financial markets, safe securities such as Treasury bonds are often used as collateral by traders and investors.

**Commercial banks**

- Banks that focus on taking in money in the form of deposits and lending it out to individuals and businesses. Such banks have a weakness in that most deposits can be withdrawn instantly whereas it can take time to recall loans. This can lead to a bank run.

**Commodity**

- A raw material, such as oil or copper, that is usually traded in bulk. Changes in commodity prices can have significant economic effects by, for example, feeding through into consumer prices. A sharp rise in energy prices can adversely affect consumer demand; because consumers have to spend more on energy, they have less to spend elsewhere. For more, read this Explainer.

**Commodity cycle**

- A pattern of rising and falling commodity prices and production. Rising commodity prices cause consumers to cut back their use and producers to expand output. In the ensuing glut, prices fall and output falls until commodities are so cheap that their use rises again.

**Communism**

- A system, devised by Karl Marx, in which the state controls virtually all economic activity. Private property is outlawed and income inequality is reduced. The theory is idealistic; in practice, communist regimes have been highly authoritarian.



Comparative advantage

This idea has been called one of the most profound insights in economics. If country A can make cars more cheaply than country B, and B can produce shirts more cheaply than A, it clearly makes sense to trade. Each has an absolute advantage in one area. But what if A is more efficient at producing everything than B? It still makes sense for them to trade, with B producing the goods where it is more competitive; if for example it is 90% as efficient as A in making shirts, and only 60% in car manufacturing, then it should specialise in making shirts and trade them for cars. Both countries will gain.

**Competition**

- A concept at the heart of economics. Firms compete to sell the best goods and services to consumers, and to attract the best workers. The aim is to allocate resources in the most efficient manner.

**Conglomerate**

- A large company that has diversified across a range of countries and business areas, normally through making acquisitions.

**Consumer confidence**

- A measure, taken from a survey, of the public's attitude towards the economic outlook. If people are worried about their jobs, or political unrest, or a pandemic, they will be less likely to spend money.

**Consumer prices index**

- A measure of the cost of a "typical" assortment of goods and services, used to calculate the rate of inflation. Statisticians first calculate the composition of the basket of goods and services bought by the average consumer: eg, bread, petrol and electrical goods. They then compare the cost of those goods in one period with that in another, weighting the goods and services to reflect the amount the average consumer spends. The change in this consumer prices index over the period (eg, a year) is the inflation rate..

**Consumption**

- The spending of money on goods and services by households. Consumers can either spend their income, or save it. When consumers are cautious, they spend less and save more. This can have adverse economic effects as consumption is usually the largest component of aggregate demand, ahead of public spending and investment.

**Contango**

- When the futures price of a commodity is higher than the spot price. See also backwardation.

**Cost-benefit analysis**

- A process of assessing the feasibility and profitability of a public-sector project or business decision. As the name suggests, all the potential costs are compared with the potential revenues and other benefits. Although the idea is sound, the estimates are subject to a lot of uncertainty.


**Coupon**

- Term given to the interest rate on a bond, which stems from a time when physical coupons were attached to bond certificates. On a fixed-rate bond, the coupon does not change but the price of the bond does; the yield of the bond is determined by the relationship between the coupon and the price, plus any capital gain or loss that would result in holding the bond until it matures.

**Crawling peg**

- An exchange-rate system in which a currency is tied to another, but can fluctuate within a range, or band, depending on certain conditions. See also currency peg and fixed exchange rate.

**( to be continued...)**



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering College, Angallu

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణ జాగ్రఫీ

1. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత నిర్మించిన తొలి ప్రాజెక్టు ఏది?
   1. కాళేశ్వరం ప్రాజెక్టు 2. శ్రీ సీతారామ ప్రాజెక్టు
   3. భక్తరామదాసు ప్రాజెక్టు 4. బతుకమ్మ ప్రాజెక్టు

2. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఆసియాలోనే అతిపెద్ద బావిని ఎక్కడ తవ్వుతున్నారు?
   1. సుందిళ్ళ, పెద్దపల్లి
   2. కాటారం గుట్టలు, జయశంకర్ భూపాలపల్లి
   3. అన్నారం, జయశంకర్ భూపాలపల్లి
   4. తిప్పాపురం గుట్టలు, రాజన్న సిరిసిల్ల

3. క్రింది వానిలో సరియైన ప్రవచనాలను పరిశీలింపుము.
   ఎ. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రపంచంలో ఎత్తైన రాతి కట్టడపు ఆనకట్ట
   బి. ఇది ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్టు
   సి. ఈ ప్రాజెక్టుకు ప్రధానంగా మూడు కాలువలు ఉన్నాయి
   డి. రిజర్వాయర్ సామర్థ్యం 508 టి.ఎం.సి.లు.
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

4. క్రింది వాటిని జతపరచండి
   నీటి పారుదల ప్రాజెక్టు — జిల్లా
   1. ప్రియదర్శిని జూరాల — ఎ. కామారెడ్డి
   2. కడెం నారాయణ రెడ్డి — బి. నిజామాబాద్
   3. శ్రీరాం సాగర్ — సి. నిర్మల్
   4. నిజాం సాగర్ — డి. జోగులాంబ గద్వాల్
   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
   3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
   4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

5. క్రింది వాటిని పరిశీలింపుము
   **ప్రతిపాదన (ఎ) - తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం నీటి పారుదల బావుల ద్వారా జరుగుతుంది.**
   **కారణం (ఆర్) - రాష్ట్రంలో బావుల ద్వారా అధికంగా సాగునీటి వసతులు గల జిల్లా కరీంనగర్.**
   1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
   2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
   3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
   4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

6. శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన కాలువ ఏది?
   ఎ. సోమనాద్రి కాలువ బి. కాకతీయ కాలువ
   సి. లక్ష్మీ కాలువ డి. సరస్వతి కాలువ
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. బి,సి మరియు డి

7. క్రింది వాటిని జతపరుచుము
   ప్రాజెక్టు — నది
   1. సింగూరు — ఎ. పెన్ గంగా
   2. తుమ్మిడి హట్టి — బి. తుంగభద్ర
   3. రాజోలిబండ — సి. మంజీరా
   4. చనఖా — డి. ప్రాణహిత
   1. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
   2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   3. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
   4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

8. మానేరు నదిపై ప్రాజెక్టులను సరైన దానిని ఎంచుకొనుము
   ఎ. ఎగువ మానేరు డ్యాంను నర్మాల అనే గ్రామం వద్ద నిర్మించారు.
   బి. దిగువ మానేరు డ్యాంనే శ్రీ రాజరాజేశ్వరీ డ్యాం అని పిలుస్తారు.
   సి. దిగువ మానేరు డ్యాం కరీంనగర్ వద్ద నిర్మించారు.
   డి. పై డ్యాంలు అన్ని గోదావరి నదిపై నిర్మించినారు.
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

9. క్రింది వాటిని జతపరుచుము
   1. భారీ నీటి పారుదల ప్రాజెక్టులు — ఎ. 10,000 హెక్టార్లు
   2. మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టు — బి. 2000 నుండి 10000 హెక్టార్లు
   3. చిన్నతరహా నీటి పారుదల ప్రాజెక్టులు — సి. 2000 హెక్టార్ల కంటే తక్కువ
   4. 1 హెక్టారు — డి. 2.47 ఎకరాలు
   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   2. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
   3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
   4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

10. హైదరాబాద్‌కు నీటి సరఫరా మొట్టమొదట ఎక్కడ నుండి జరిగింది?
   1. నిజాం సాగర్
   2. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్
   3. సింగూర్ ప్రాజెక్టు 4. నాగార్జున సాగర్

11. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించుము.
   ఎ. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దేశంలో అత్యధిక బ్లాకులు గల (84) ప్రాజెక్టు.
   బి. ఇది జోగులాంబ గద్వాల జిల్లా రేవులపల్లి గ్రామం వద్ద ఉంది.
   సి. ఈ ప్రాజెక్టుకి కుడికాలువ నల్ల సోమనాద్రి కాలువ
   డి. ఈ ప్రాజెక్టుకి ఎడమకాలువ ఎన్.టి.ఆర్. కాలువ
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

12. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టు ఏది?
   1. బాబ్లి ప్రాజెక్టు 2. ఆల్మట్టి ప్రాజెక్టు
   3. రాజోలి బండ మళ్ళింపు పథకం
   4. కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకం

13. తెలంగాణ రాష్ట్రంలో ఎంతశాతం బావుల ద్వారా నీటి పారుదల జరుగుతుంది?
   1. 80% 2. 89% 3. 95% 4. 76%

14. క్రింది వాటిని పరిశీలింపుము
   ప్రతిపాదన (ఎ) - చెరువుల ద్వారా నీటిపారుదల సౌకర్యాలు దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి.
   కారణం (ఆర్) - దక్కన్ పీఠభూమి ప్రాంతం ఎత్తుపల్లాలతో, కఠినమైన శిలలతో విస్తరించి ఉన్నది.
   1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
   2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
   3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
   4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

15. క్రింది వానిలో సరికాని ప్రవచనాన్ని గుర్తించండి.
   1. బయ్యారం చెరువుని కాకతీయుల కాలంలో నిర్మించారు.
   2. ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా వర్ణించినది జవహర్‌లాల్ నెహ్రూ
   3. కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ పథకం చెరువులు, బావులు, కాలువలను వినియోగించడం.
   4. చెక్‌డ్యాం, చెరువు, కుంట మైనర్ ఇరిగేషన్ కిందకి వస్తాయి.

16. క్రింది వాటిని జతపరుచుము.
   ప్రాజెక్టు — జిల్లా
   1. ఆలీ సాగర్ — ఎ. కనవర్తి
   2. కోయిల్ సాగర్ — బి. నిర్మల్
   3. స్వర్ణ — సి. మహబూబ్‌నగర్
   4. సరళ సాగర్ — డి. నిజామాబాద్
   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
   3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
   4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ



## తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులు

17. చెరువులు ఏనీటి పారుదల పథకం క్రిందకి వస్తాయి?
   1. సూక్ష్మ నీటిపారుదల కార్యక్రమం
   2. చిన్న నీటి పారుదల పథకం
   3. మధ్యతరహా నీటి పారుదల పథకం
   4. భారీ నీటిపారుదల పథకం

18. క్రిందివానిలో బహుళార్థ సాధక ప్రాజెక్టు ఏది?
   1. కుంతనపల్లి సుజల స్రవంతి పథకం
   2. రుద్రమకోట ఎత్తిపోతల పథకం
   3. ఆర్గుల రాజారాం సత్స ఎత్తిపోతల పథకం
   4. దేవాదుల ఎత్తిపోతల పథకం

19. క్రింది వాటిని పరిశీలింపుము
   ప్రతిపాదన (ఎ) - కాకతీయులు ప్రధానంగా నీటిపారుదల పై ప్రత్యేక శ్రద్ధ వహించారు.
   కారణం (ఆర్) - గొలుసుకట్టు చెరువులను నిర్మించి వ్యవసాయానికి నీటిపారుదల వసతులు కల్పించారు.
   1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
   2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
   3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
   4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

20. క్రింది వాటిని జతపరుచుము
   కాలువ — జిల్లా
   1. కాకతీయ కాలువ — ఎ. కరీంనగర్
   2. సరస్వతి కాలువ — బి. వరంగల్
   3. లక్ష్మీ కాలువ — సి. నిజామాబాద్
   4. వరదకాలువ — డి. నిర్మల్
   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
   3. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
   4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

21. నీటి పారుదల వనరుల సాగుబట్టి అవరోహణ క్రమంలో అమర్చండి.
   1. కాలువలు, చెరువులు, బావులు
   2. బావులు, కాలువలు, చెరువులు
   3. బావులు, ప్రాజెక్టులు, చెరువులు
   4. కాలువలు, బావులు, చెరువులు

22. క్రింది వానిలో సరియైన అంశాలను సరిచూడుము
   ఎ. లక్ష్మీకాలువ ఏర్పడినది చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం
   బి. శ్రీశైలం ఎడమకాలువ - ఎలిమినేటి మాధవరెడ్డి
   సి. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంనే జవహర్ ఎత్తిపోతల పథకం అంటారు.
   డి. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల పథకాలనే సీతారామ ఎత్తిపోతల పథకం అంటారు.
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

23. తాపీ మేస్త్రీలు నిర్మించిన ప్రాజెక్టు ఏది?
   1. నాగార్జున సాగర్ ప్రాజెక్టు
   2. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు 3. శ్రీశైలం ప్రాజెక్టు
   4. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు.

24. క్రింది వానిలో మూసినది వలన ఏర్పడినవి ఏవి?
   ఎ. ఉస్మాన్ సాగర్ బి. హిమాయత్ సాగర్
   సి. గండిపేట చెరువు
   డి. నల్గొండ జిల్లా బొప్పారం గ్రామం వద్ద నిర్మించిన ప్రాజెక్టు.
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

25. నాగార్జున సాగర్ ప్రాజెక్టు సంబంధించి సరియైన అంశాలను పరిశీలింపుము
   ఎ. 1950 డిసెంబరు 10న ప్రారంభించి 1967 ఆగస్టులో పూర్తి అయినది.
   బి. నందికొండ గ్రామం నల్గొండ జిల్లాలో ఉంది.
   సి. కుడికాలువ - జవహర్ కాలువ
   డి. ఎడమ కాలువ - లాల్ బహదూర్ కాలువ
   1 ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

26. క్రింది వానిలో ఏయే ప్రాజెక్టు తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి పథకం?
   1. సీతారామ ఎత్తిపోతల పథకం
   2. రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకం
   3. రుద్రమకోట ఎత్తిపోతల పథకం
   4. కుంతనపల్లి సుజల స్రవంతి

27. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు పూర్వపు ఏ ప్రాజెక్టు పేరు మీదన రూపుదిద్దుకున్నది?
   1. పి.వి.నరసింహారావు కుంతనపల్లి సుజల స్రవంతి
   2. డా. బి.ఆర్. అంబేద్కర్ సుజల స్రవంతి
   3. రుద్రమకోట ఎత్తిపోతల పథకం
   4. భక్త రామదాసు ఎత్తిపోతల పథకం

28. మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం అని ఏ ప్రాజెక్టుకి పేరు పెట్టినారు?
   1. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం
   2. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం
   3. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు
   4. పాలమూరు ఎత్తిపోతల పథకం

29. కిన్నెరసాని డ్యాం ఏ సంవత్సరంలో నిర్మించారు?
   1. 1955 2. 1966
   3. 1975 4. 1984

**జవాబులు :**
1)3, 2)4, 3)1, 4)2, 5)3, 6)6, 7)1, 8)3, 9)1, 10)2, 11)4, 12)3, 13)2, 14)1, 15)3, 16)4, 17)2, 18)1, 19)3, 20)4, 21)2, 22)4, 23)1, 24)4, 25)4, 26)3, 27)2, 28)1, 29)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

# పారిశ్రామిక రంగం

(గత వారంతరువాయి...)

**4. మేక్ ఇన్ ఇండియా విధానం యొక్క ప్రధాన లక్ష్యం క్రింది వానిలో**

ఎ. తయారీ వ్యయంలో తగ్గింపు

బి. దేశాన్ని గ్లోబల్ డిజైన్ & తయారీ రంగానికి కేంద్రంగా మార్చడం

సి. ఉత్పాదక రంగంలో సాంకేతికతను తగ్గించడం

డి. బ్యూరోక్రసీ యొక్క మందగమనం తొలగించడం.

జవాబు : బి

❍ **వివరణ** : భారతదేశాన్ని గ్లోబల్ డిజైన్ & మ్యాను ఫాక్చరింగ్ హబ్‌గా మార్చడానికి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని 2014 సెప్టెంబరు 25న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు.

❍ భారతీయ ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ గుర్తింపు ఇవ్వడం ద్వారా దేశాన్ని స్వావలంబన కలిగిన దేశంగా మార్చడం మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం యొక్క లక్ష్యం. భారతీయ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేందుకు ప్రారంభించిన కార్యక్రమం, దీనితో కంపెనీలు తమ ప్లాంట్లను భారతదేశంలో స్థాపించడానికి కావలసిన అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

❍ ఈ కార్యక్రమం విదేశీ సంస్థలకు మాత్రమే కాకుండా దేశీయ కంపెనీలకు కూడా తమ ప్లాంట్లను భారత్‌లో ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తుంది.

**ప్రధాన లక్ష్యాలు :**

1. ఉత్పాదకరంగ వృద్ధిని సంవత్సరానికి 12 నుండి 14%కిపెంచడం
2. 2022 నాటికి 100 మిలియన్ల ఉపాధి అవకాశాలను కల్పించడం
3. 2022 నాటికి జిడిపిలో తయారీరంగం వాటాను 25% పెంచడం
4. ఉత్పాదకరంగంలో నూతన సాంకేతికతను పెంచడం. మేక్ ఇన్ ఇండియా పథకంలో క్రింది రంగాలు ఉన్నాయి. అవి 1) ఆటోమొబైల్ (2) మైనింగ్, ఆయిల్ & గ్యాస్ (3) ఏవియేషన్, 4) బయో టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, కెమికల్స్ & పెట్రోకెమికల్స్ (5) పోర్ట్స్ & షిప్పింగ్, నిర్మాణం, రైల్వేలు (6) రక్షణ (7) శక్తి, ఎలక్ట్రికల్ మెషినరీ, (8) రోడ్లు మరియు రహదారులు (9) స్పేస్ (10) ఫుడ్ ప్రాసెసింగ్, వస్త్రాలు. (11) సమాచారం, సాంకేతికత మరియు వ్యాపార ప్రక్రియ నిర్వహణ, థర్మల్ పవర్, లెదర్, టూరిజం, హాస్పిటాలిటీ, మీడియా, వినోదం మరియు వెల్‌నెస్.

**5. భారతదేశంలో మొదటి ఉక్కు కర్మాగారం ఎక్కడ ఏర్పాటు చేయబడింది?**

ఎ. బొకారో బి. రూర్కెలా

సి. జంషెడ్‌పూర్ డి. విశాఖపట్నం

జవాబు : సి

❍ **వివరణ :**

❍ మనదేశంలో మొదటి ఇనుము ఉక్కు కర్మాగారాన్ని 1830లో పోర్టోనోవో (తమిళనాడు) వద్ద ఏర్పాటు చేసారు.కానీ 1866లో మూసివేయబడినది. 1864లో పశ్చిమబెంగాల్‌లోని బారకర్ నది ఒడ్డున ఉన్న కుల్టీలో బెంగాల్ ఐరన్ వర్క్స్ ప్లాంటును ఏర్పాటు చేసారు.

❍ వందేమాతర ఉద్యమ కాలంనాటి స్ఫూర్తితో బీహార్ రాష్ట్రంలోని సక్చీలో జంషెడ్ జీ టాటా మొదటిసారి ప్రైవేటు రంగంలో టాటా ఐరన్ & స్టీల్ కంపెనీ ని స్థాపించారు. ఇది దేశంలోని అతి పురాతన మరియు ప్రైవేటు రంగంలో స్థాపించబడిన అతి పెద్ద ఇనుము ఉక్కు కర్మాగారం. ప్రస్తుతం ఇది ఝార్ఖండ్‌లో ఉంది. ప్రస్తుతం సక్చీ ప్రాంతాన్ని జంషెడ్‌పూర్‌గా పిలుస్తున్నారు.

❍ టిస్కో (టాటా ఐరన్ & స్టీల్ కంపెనీ) సువర్ణరేఖ నది ఒడ్డున కలదు.

❍ దేశంలో మొదటి ప్రణాళికాబద్ధమైన పారిశ్రామిక నగరమే జంషెడ్‌పూర్. జంషెడ్ జీ టాటా ఈ నగరాన్ని స్థాపించారు. దీనినే టాటా నగర్ అని కూడా అంటారు. మొదటి ఉక్కు కర్మాగారంతో పాటు నగర నిర్మాణం 1908లో అధికారికంగా ప్రారంభమైనది. అందుచేత జంషెడ్‌జీ టాటాను 'భారత పరిశ్రమ పితామహుడు అని పిలుస్తారు.

❍ దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వరంగంలోని ఉక్కు కర్మా గారాలను నియంత్రించే అధికారం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)కు ఉంది.

❍ ప్రపంచంలో అత్యధిక ఉక్కు ఉత్పత్తిదారుగా జపాన్ రెండవ స్థానంలో ఉండగా 2019 నుండి భారత్ రెండవ అత్యధిక ఉక్కు ఉత్పత్తిదారుగా అవతరించింది.

❍ భారత్‌లో నిర్మించిన నాల్గవ ఏకీకృత ప్రభుత్వరంగ ఉక్కు కర్మాగారం బొకారో ఉక్కు కర్మాగారం. దీనిని రష్యా సహకారంతో నిర్మించారు.

❍ దేశంలో నిర్మించిన ప్రభుత్వరంగంలోని మొదటి ఏకీకృత ఉక్కు కర్మాగారం రూర్కెలా ఉక్కు కర్మాగారం. దీనిని పశ్చిమ జర్మనీ సహకారంతో నిర్మించారు.

❍ విశ్వేశ్వరయ్య ఐరన్ & స్టీల్ ప్లాంటు కర్ణాటకలోని భద్రావతి వద్ద నిర్మించారు.

**6. భారత స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో అత్యధిక వాటా ఈ క్రింది వాటిలో ఏ రంగం నుండి వస్తోంది?**

ఎ. రక్షణ, పరిపాలన

బి. ఉత్పత్తి, విద్యుత్, మరియు గ్యాస్

సి. సేవారంగం

డి. వ్యవసాయం & అనుబంధ కార్యకలాపాలు

❍ జవాబు : సి

❍ వివరణ : భారతీయ జిడిపిలో సేవారంగం (తృతీయరంగం) వాటా 1950-51లో 25% ఉండగా 2018-19 నాటికి 54.3% మేర పెరిగింది. 2019-20లో 55% నుండి 2021-22 సంవత్సరంలో 53% తగ్గింది.

❍ సేవారంగంలో వాణిజ్యం, హోటళ్ళు, రెస్టారెంట్లు, రవాణా, గిడ్డంగులు, కమ్యూనికేషన్‌లు, ఫైనాన్సింగ్, బీమా, రియల్ ఎస్టేట్, వ్యాపారసేవలు, సామాజిక మరియు వ్యక్తిగత సేవలు వంటి అనేక రకాల కార్యకలాపాలున్నాయి.

❍ భారత జిడిపిలో సేవారంగం ఒక ప్రధానరంగమే కాకుండా ఇది గణనీయమైన విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఎగుమతులకు పెద్దఎత్తున తోడ్పడుతూ ఉపాధిని అందిస్తోంది.

**7. భారతదేశంలో 2023 నాటికి ఎన్ని మహారత్న కంపెనీలు ఉన్నాయి?**

ఎ. 9 బి. 13 సి. 11 డి. 12

జవాబు : బి

❍ వివరణ : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ – సిపిఎస్ఇ) : ఉత్పత్తిని పెంచి, పారిశ్రామికాభివృద్ధిని సాధించి, ప్రాంతీయ అసమానతలను తగ్గించి, ఉపాధి అవకాశాలను పెంచడం కోసం కేంద్రప్రభుత్వం సిపిఎస్ఇ లను ఏర్పాటు చేయడమైనది. వీటిలో ప్రభుత్వ వాటా 51% పైగా ఉంటుంది.

❍ 2023 నాటికి భారతదేశంలో 13 మహారత్న కంపెనీలు ఉన్నాయి. ఇవి ప్రభుత్వంచే రూపొందించ బడిన సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపియస్ఇ) లో ఉన్నాయి. ఈ కంపెనీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) : దీనిని 1964లో స్థాపించారు. ఇది ఒక ఇంజనీరింగ్ మరియు తయారీ పరిశ్రమ. విభిన్న శ్రేణి ఉత్పత్తులు, సేవల కోసం ఇంజనీరింగ్, నిర్మాణం, డిజైన్, టెస్టింగ్, సర్వీసింగ్‌లను అందిస్తూ వివిధ పరిశ్రమలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. భారతీయ రైల్వేలకు ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను, నావికా తుపాకులు మరియు సాయుధ దళాలకు అనుకరణ యంత్రాలు వంటి రక్షణ పరికరాలను సరఫరా చేస్తుంది.

**2. భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్)** : దీనిని 1952లో స్థాపించారు. బిపిసిఎల్ 2017లో మహారత్న హోదాను పొందినది. ఇది దేశంలో రెండవ అతిపెద్ద ఇంధన రిటైలర్. బినా, కొచ్చి మరియు ముంబైలలో ఉన్న మూడు రిఫైనరీలను నిర్వహిస్తుంది.

**3. కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) :** ఇది ఏప్రిల్ 2011లో కేంద్ర ప్రభుత్వంచే మహారత్న హోదాను పొందినది. కోల్ ఇండియా లిమిటెడ్ 1975లో స్థాపించబడినది. దీనియొక్క ప్రధాన కార్యాలయం కోల్ కతాలో ఉంది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ. దాదాపుగా 2,72,000 మంది ఉద్యోగులతో ఏడవ అతిపెద్ద యజమానిగా కూడా ఉంది.

**4. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్) :** గెయిల్, భారత ప్రభుత్వంచే 1 ఫిబ్రవరి 2013న మహారత్న హోదాను పొందినది. ఇది పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వశాఖ యొక్క నియంత్రణలో ఉంది.

❍ ఇది సంస్థ ఆగష్టు 1984లో స్థాపించబడిన అతిపెద్ద ప్రభుత్వ యాజమాన్యంలోని సహజవాయువు ప్రాసెసింగ్ మరియు పంపిణీ సంస్థ.

❍ సహజవాయువు, ద్రవ హైడ్రో కార్బన్, లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ ట్రాన్స్‌మిషన్ పెట్రో కెమికల్, సిటీగ్యాస్ పంపిణీ, పునరుత్పాదకశక్తి (సౌర & పవన), పెట్రోకెమికల్, మరియు విద్యుత్ ఉత్పత్తితో సహా వివిధ వ్యాపార విభాగాల్లో ఈ కంపెనీ పనిచేస్తోంది.

**5. హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) :**

ఇది చమురు మరియు సహజవాయువు కార్పోరేషన్ (ఓఎన్‌జిసి) యొక్క అనుబంధ సంస్థ. దీనిని 1974లో స్థాపించారు.

❍ ఈ సంస్థ భారత ప్రభుత్వ పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వశాఖ యాజమాన్యంలో ఉంది. ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది. 24 అక్టోబరు 2019న మహారత్న హోదాను పొందినది.

**6. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్)** : దీనిని ఇండియన్ ఆయిల్ అని పిలుస్తారు. ఇది పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖకు చెందిన ఒక భారతీయ బహుళజాతి చమురు మరియు గ్యాస్ కంపెనీ. దీనిని 1959లో స్థాపించారు.

❍ ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. శ్రీలంక, మారిషస్, యుఎఇ, సింగపూర్, స్వీడన్, యుఎస్ఏ మరియు నెదర్లాండ్స్‌లో దీని అనుబంధ సంస్థలు ఉన్నాయి. పెట్రోలియం ఉత్పత్తుల మార్కె టింగ్, ముడిచమురు, సహజవాయువు మరియు పెట్రో రసాయనాల అన్వేషణ, ఉత్పత్తి, శుద్ధి చేయడం, పైప్‌లైన్ రవాణాతో సహా వివిధ వ్యాపార విభాగాల్లో ఈ కంపెనీ పనిచేస్తుంది.

**7. నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్‌టిపిసి) లిమిటెడ్ :**

ఈ సంస్థ ప్రధానంగా విద్యుత్ ఉత్పత్తి మరియు సంబంధిత కార్యకలాపాలలో పాల్గొం టుంది. దీని ప్రధానకార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. భారతదేశం లోని రాష్ట్ర విద్యుత్ బోర్డులకు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ చేయడం ఎన్‌టిపిసి యొక్క ప్రధాన విధి.

❍ మే 2010లో ఎన్‌టిపిసి కేంద్రప్రభుత్వంచే మహారత్న హోదాను పొందింది.

❍ ఎన్‌టిపిసి 7 నవంబర్ 1975న స్థాపించబడినది. ఇది దేశంలోని 70 స్థానాల నుండి, శ్రీలంకలో ఒక ప్రదేశం మరియు బంగ్లాదేశ్‌లోని రెండు స్థానాల నుండి పనిచేస్తోంది. ఇది దేశంలో 5 ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలను కలిగి ఉంది.

**8. ఆయిల్ & నేచురల్ గ్యాస్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి)** : ఈ కంపెనీ 1956 ఆగష్టు 14న స్థాపించబడినది. దేశీయ ముడిచమురు ఉత్పత్తిలో 70%, సహజవాయువులో 84% వాటా కలిగి ఉంది. నవంబరు 2010లో మహారత్న హోదాను పొందినది.

❍ ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

**9. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ (పిఎఫ్‌సి) :**

ఇది 1986లో స్థాపించబడి, భారతీయ విద్యుత్ రంగానికి ఆర్థిక వెన్నెముకగా పరిగణించబడుతోంది. 12 అక్టోబరు 2021న మహారత్న హోదాను పొందినది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ సర్వే ప్రకారం ఈ కంపెనీ 8వ అత్యధిక లాభాలను ఆర్జించే సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌గా గుర్తింపు పొందినది.

**10. పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్ గ్రిడ్) :** కంపెనీల చట్టం, 1956 ప్రకారం 23 అక్టోబరు 1989న స్థాపించబడినది. ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం గురుగ్రామ్‌లో ఉంది. పవర్ సెక్టార్‌లో పవర్ గ్రిడ్ కీలకపాత్ర పోషిస్తుంది. ఎందుకంటే దేశంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం విద్యుత్‌లో సుమారు 50% ప్రసారం చేస్తుంది. పవర్ గ్రిడ్ కింది వ్యాపారాలలో పాలు పంచు కుంటుంది. అవి 1) ఎలక్ట్రిక్ పవర్ డిస్ట్రిబ్యూషన్ 2) ఎలక్ట్రిక్ పవర్ ట్రాన్స్‌మిషన్ (3) ఎనర్జీ ట్రేడింగ్

**11.రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్‌లిమిటెడ్(ఆర్ఇసి):**

ఇది 1969లో స్థాపించబడినది. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర మరియు ప్రైవేటు కంపెనీలకు దీర్ఘకాలిక ఋణాలు మరియు ఇతర ఫైనాన్సింగ్ ఉత్పత్తులను అందిస్తుంది.

**12. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (SAIL) :** ఇది జనవరి 24, 1973లో స్థాపించబడిన ప్రభుత్వరంగ సంస్థ. దీని కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ప్రభుత్వ ఉక్కు కర్మాగారాల నిర్వహణ బాధ్యత దీనికి ఉంటుంది.

❍ సెయిల్, మహారత్న హోదాను కలిగి, దేశంలోనే 3వ అతిపెద్ద స్టీలు ఉత్పత్తిదారుగా, ప్రపంచంలో 20వ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా చెలామణి అవుతోంది. సెయిల్, భిలాయి, రూర్కెలా, దుర్గాపూర్, బొకారో మరియు బర్న్‌పూర్‌లలో ఐదు ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌లను నిర్వహిస్తుంది. మరియు సేలం, దుర్గాపూర్ మరియు భద్రావతిలో మూడు ప్రత్యేక స్టీల్ ప్లాంట్‌లను కలిగి ఉంది.

**13. ఆయిల్ ఇండియా లిమిటెడ్ (OIL) :**

దీనిని 1959లో స్థాపించారు. ఆగష్టు 3, 2023న భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు దీనికి మహారత్న హోదా లభించింది.

❍ దీని కార్యకలాపాలను పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది. కంపెనీ ప్రధాన కార్యాలయం అస్సాంలోని దులి యాజన్‌లో ఉంది. మరియు దులియాజన్, నోయిడా, గౌహతి మరియు జోధ్‌పూర్‌లలో కార్యాలయాలు ఉన్నాయి. ఆయిల్ ఇండియా లిమిటెడ్ అనేది ముడిచమురు మరియు సహజవాయువు యొక్క అన్వేషణ, అభివృద్ధి మరియు ఉత్పత్తి అలాగే ముడిచమురు రవాణా మరియు ద్రవ పెట్రోలియం వాయువు ఉత్పత్తిలో పాలు పంచుకుంటున్న ఒక కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 18- మార్చి 24**

- ఐక్యరాజ్యసమితికి (ఐరాస) అనుబంధంగా పనిచేస్తున్న వెల్‌బీయింగ్ రిసెర్చ్ సెంటర్ 'వరల్డ్ హ్యాపీనెస్' రిపోర్ట్ విడుదల చేసింది. 143 దేశాలకు ఇచ్చిన ర్యాంకుల్లో భారత్ 126వ స్థానంలో నిలిచింది. ఫిన్లాండ్ ఏడోసారి తొలి ర్యాంకు సాధించి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా రికార్డు సృష్టించింది. తాలిబన్ల పాలనలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అఫ్గానిస్తాన్ జాబితాలో 143వ ర్యాంకుతో అట్టడుగున నిలిచింది.
- భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు ముగిశాక తమ దేశానికి రావాల్సిందిగా అటు రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇద్దరూ ప్రధాని మోదీని ఆహ్వానించారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'డ్రూక్ గ్యాల్పో'ను మోదీకి అందజేశారు. ఈ అవార్డును మోదీకి 2021లోనే ప్రకటించారు.
- ప్రపంచంలోనే తొలిసారి ఓ సజీవ రోగికి పంది కిడ్నీ మార్పిడి జరిగింది. అమెరికాలో మసాచుసెట్స్ ఆసుపత్రిలో జరిగిన ఈ సర్జరీ విజయవంతమైనట్లు అక్కడి వైద్యులు తెలిపారు.
- అరుణాచల్ ప్రదేశ్‌లో భారత్‌లో భాగమేనని అమెరికా మరోసారి స్పష్టం చేసింది. ప్రధాని మోదీ అరుణాచల్ ప్రదేశ్‌లో కొద్ది రోజుల క్రితం జరిపిన పర్యటనపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ తన దేశంలో భాగమన్న చైనా వాదనను తీవ్రంగా ఖండిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట ఆ దేశం ఏకపక్షంగా చేస్తున్న ఆక్రమణ యత్నాలను వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.
- ఐరిష్ ప్రధానమంత్రి, భారత సంతతికి చెందిన లియో వరద్కర్ ప్రధాని పదవికి, తన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.
- గుండె పోటు ముప్పును రక్తపరీక్ష ద్వారా 'న్యూరో పెప్టైడ్-వై (ఎన్‌పీవై) అనే ప్రొటీన్, ఐదేండ్ల ముందుగానే గుర్తించవచ్చని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ అధ్యయనం వెల్లడించింది.
- మయన్మార్‌కు ప్రస్తుతం భారత్ రాయబారిగా వ్యవహరిస్తున్న వినయ్ కుమార్ రష్యాకు తదుపరి భారత రాయబారిగా నియమితులయ్యారు.
- మూడు షార్ట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్లను నార్త్ కొరియా తూర్పు సముద్రంలో పరీక్షించింది.
- పాలపుంత రెండు నక్షత్ర సముదాయాల (చిన్న గెలాక్సీలు) కలయికతో ఏర్పడినట్లు గుర్తించామని మాక్స్‌ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు తెలిపారు. సుమారు 1200-1300 కోట్ల ఏండ్ల కిందట ఇది జరిగినట్లు పేర్కొన్నారు. దాని పర్యవసానమే ప్రస్తుతం మనం చూస్తున్న పాలపుంత గెలాక్సీ అని తెలిపారు. ఆ రెండు నక్షత్ర సముదాయాలకు 'శివ-శక్తి' అని నామకరణం చేశారు.
- రష్యా రాజధాని మాస్కోలో జరిగిన ఉగ్రదాడిలో 130 మంది మరణించారు. దీనిలో ఉక్రెయిన్ పాత్ర ఉన్నట్లు రష్యా అనుమానం వ్యక్తంచేస్తున్నది.
- మాస్కోలో ఉగ్రదాడిని భారత్ ఖండించింది. ఈ మారణకాండను తీవ్రంగా పరిగణించింది. రష్యా ప్రజలకు, ప్రభుత్వానికి భారతదేశం బాసటగా నిలుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.
- భూటాన్‌లో అధికారికంగా పర్యటించిన మోదీకి భూటాన్ ప్రధాని త్రెసింగ్ టొబగే కృతజ్ఞతలు తెలిపారు
- ప్రఖ్యాతిగాంచిన అమూల్ డెయిరీ ప్రొడక్ట్స్ అమెరికాలో కూడా అందుబాటులోకి రానున్నాయి.
- బ్రిటన్‌లోని వేల్స్ యువరాణి కేట్ మిడిల్టన్ (42)(Kate Middleton) క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు
- హిమాలయ ప్రాంతమైన లడఖ్‌కు స్వయం ప్రతిపత్తి కోరుతూ ప్రముఖ పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహారదీక్ష మార్చి 21 నాటికి 18వ రోజుకు చేరుకున్నది.






- పపువా న్యూగినియాలోని తూర్పు సెపిక్ ప్రావిన్స్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.9గా నమోదయ్యింది.
- 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన న్యూరాలింక్ కంపెనీ ప్రాజెక్టు విజయవంతమైంది. పక్షవాత రోగి నొలండ్ అర్బాగ్ తన మెదడులోని చిప్ సాయంతో మొదటిసారిగా ట్వీట్ చేశారు. 'నన్ను రోబో అనుకొని ట్విట్టర్(ఎక్స్‌కు గతంలోని పేరు) నన్ను నిషేధించింది. కానీ ఎక్స్, ఎలాన్ మస్క్ తిరిగి నా ఖాతా పునరుద్ధరించారు' అని ఆయన ట్వీట్ చేశారు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్‌కు అధికారికంగా 'శివశక్తి' పాయింట్ అని పేరు పెట్టేందుకు పారిస్‌లోని ఐఏయూ ఈ నెల 19న ఆమోదం తెలిపినట్లు ప్లానెటరీ నామినేక్లేచర్ గెజిట్ వెల్లడించింది.
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికైనా భారత్ లో విలీనం అవుతుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.

## జాతీయం

**మార్చి 18- మార్చి 24**


- ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21 రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఇప్పటి వరకూ తొమ్మిదిసార్లు కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేసినా ఆయన హాజరు కాలేదు. ఒక కుంభకోణం కేసులో సీఎం పదవిలో ఉండగానే ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన తొలి రాజకీయ నేత అరవింద్ కేజ్రీవాల్.
- కర్ణాటక ప్రభుత్వం దేవాలయాలపై పన్ను విధించేందుకు తీసుకువచ్చిన ఎండోమెంట్స్ బిల్లును ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తిప్పి పంపారు. ఈబిల్లు ప్రకారం రూ.కోటిపైగా ఆదాయం ఉన్న దేవాలయాలపై ప్రభుత్వం 10శాతం, రూ.10లక్షల నుంచి రూ.కోటి వరకు ఆదాయం వచ్చే ఆలయాలు 5శాతం పన్ను చెల్లించేలా ప్రభుత్వం చట్టంలో సవరణ చేసింది.
- ఫ్యాక్ట్ చెక్ యూనిట్ అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టు స్టే విధించింది.
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇరు దేశాధినేతలతో ఫోన్‌లో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ వివాదం వీలైనంత త్వరగా శాంతియుతంగా పరిష్కారం అయ్యేలా జరిగే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు.
- భారత్‌లో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, 1 శాతం జనాభా చేతిలో 40.1 శాతం సంపద ఉన్నది. 'భారతదేశంలో ఆదాయ, సంపదలో అసమానతలు, 1922 - 2023: ది రైజ్ ఆఫ్ ది బిలియనీర్ రాజ్' పేరుతో వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు చెందిన థామస్ పికెట్టి, లుకాస్ ఛాన్సెల్, నితిన్ కుమార్ భారతి ఒక నివేదిక రూపొందించారు. 2014 - 15 నుంచి 2022 - 23 మధ్యకాలంలో సంపదను కేంద్రీకరించడం వల్ల ఈ అసమానతలు ఎక్కువగా పెరిగాయని ఈ నివేదిక పేర్కొన్నది.



- దేశవ్యాప్తంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో సుమారు 21 లక్షల సిమ్‌కార్డులను తీసుకొన్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డీవోటీ) తెలిపింది.
- పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలుపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.
- ప్రపంచంలోనే అత్యంత కలుషిత మెట్రోపాలిటన్ ప్రాంతంగా బీహార్‌లోని బెగుసరాయి నిలిచింది.
- మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ స్థాపనకు మహారాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) ప్రధాన కార్యదర్శిగా కర్ణాటకకు చెందిన దత్తాత్రేయ హెూసబళె తిరిగి ఎన్నికయ్యారు.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రోదసి ప్రయాణాలు అత్యంత సులభతరం చేసేందుకు చేపట్టిన అత్యంత కీలకమైన ప్రయోగం విజయవంతమైంది. దేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న భారతదేశపు మొట్టమొదటి పునర్వినియోగ లాంచ్ వెహికల్ 'పుష్పక్ విమాన్'ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది.
- భారత్‌లో గత కొన్నేండ్లుగా సంతానోత్పత్తి రేటు భారీగా తగ్గిపోతున్నట్లు లాన్సెట్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడైంది. దేశంలో 1950 సంవత్సరంలో 6.2గా ఉన్న సంతానోత్పత్తి రేటు 2021 నాటికి 2.0 దిగువకు తగ్గిపోయిందని ఈ అధ్యయనం పేర్కొన్నది. ఇది మరింత తగ్గబోతున్నదని, 2050 నాటికి 1.29కి, 2100 సంవత్సరానికి 1.04కి తగ్గుతుందని అంచనా వేసింది.
- క్రిమినల్ కేసు విషయంలో తాము స్టే ఇచ్చినప్పటికీ తమిళనాడు మంత్రివర్గంలోకి పొన్ముడిని తిరిగి నియమించకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
- ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి సహాయపడటానికి కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ 1032 నంబర్‌తో పనిచేసే హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది.
- మద్యం కుంభకోణంలో కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ నిర్బంధం నుంచే ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి సంబంధించి తన మొదటి ఉత్తర్వును జలవనరుల శాఖకు జారీ చేశారు.
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన యుద్ధభూమి సియాచిన్‌లో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత సైనికులతో హెూలీ పండగ జరుపుకున్నారు.
- కేరళ అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులపై సంతకాలు చేయకుండా జాప్యం చేస్తున్నారని, ఇందుకు కారణాలు కూడా చెప్పడం లేదని పేర్కొంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సుప్రీంకోర్టులో కేరళ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది.

## రాష్ట్రీయం

- ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు తనను అక్రమంగా అరెస్టు చేశారని, నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ కు పాల్పడ్డారని కవిత దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.
- టీబీ నుంచి రక్షణ కోసం అభివృద్ధి చేసిన 'ఎంటీబీవ్యాక్' టీకా క్లినికల్ ట్రయల్స్‌ను ప్రారంభించినట్లు భారత్ బయోటెక్ తెలిపింది.
- తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్‌కు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయనే బాధ్యతలు నిర్వర్తిస్తారు.



- తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీలలో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) తాజా అధ్యయనంలో వెల్లడైంది. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2012-2016 మధ్య ఈ అధ్యయనం జరిగింది. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ బాధితుల సంఖ్య తక్కువగా ఉన్నది.
- నేల స్వభావాన్ని గుర్తించేందుకు వీలుగా ఇక్రిశాట్ పరిశోధకులు 'ప్లాస్మా ఆప్టికల్ సాయిల్ టెస్టింగ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు.
- మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్య తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు.
- రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ చేత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయించారు.
- తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణాజలాల పంపిణీ విషయమై బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ విచారణ ఏప్రిల్ 8 నుంచి ఢిల్లీలో ప్రారంభంకానున్నది.
- సీనియర్ జర్నలిస్ట్ జీ వల్లీశ్వర్ నేషనల్ బుక్ ట్రస్టు ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్య డిగా, సంస్థ ట్రస్టీగా నియమితు లయ్యారు.
- హైదరాబాద్‌లో ఉమ్మడిగా కొనసాగుతున్న బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని యుద్ధప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్‌కి తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- బ్రెజిల్ నుంచి విశాఖలోని ఓ ప్రైవేటు ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌కు వచ్చిన కంటైనర్‌లో 25 వేల కిలోల మత్తుపదార్థాలు (డ్రగ్స్) దొరికాయి. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ పరిశీలనలో ఈ ఆపరేషన్ జరిగింది.
- రంగుల ప్రపంచం నుండి రాజకీయాల్లోకి అనే పేరుతో రూపొందించిన సినీనటి, ఎమ్మెల్యే రోజా జీవిత చరిత్ర పుస్తకాన్ని భూమన కరుణాకర్ రెడ్డి, అంబటి రాంబాబు కలిసి విడుదల చేశారు
- శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రాలను 202 మంది చిత్రకారులు వేయగా దీన్ని శ్రీవేంకటేశ్వర చిత్రార్చన పేరుతో తిరుపతికి చెందిన శ్రీకళాక్షేత్ర ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓ పుస్తకంగా రూపొందించింది.

